Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 257 పేజీలు 8 వెల : 5 మంగళవారం 31 మార్చి 2026








## బంగారు గని వద్ద దాడి 70మంది మృత్యువాత



## లాకర్ వస్తువులకు బీమా సౌకర్యం కుదరదు

అందులో ఏం దాచారో బ్యాంకులు చూడవు

లోక్‌సభలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



## చర్చల ద్వారా సమస్యల పరిష్కారం

ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారు

సమాంతర ప్రభుత్వాలు నడిపిన మావోయిస్టులు

నక్సల్స్‌పై హోంమంత్రి అమిత్ షా ప్రకటన



## పెరంబూర్ నుంచి విజయ్ నామినేషన్

భారీగా తరలివచ్చిన అభిమానులు

డిఎంకె పాలనలో ప్రజలకు రక్షణ లేదని విమర్శలు

404 కోట్ల స్థిరచరాస్థులు ఉన్నట్లు అఫిడవిట్ దాఖలు



## పొంగులేటిని బర్తరఫ్ చేయండి గవర్నర్‌కు బిఆర్ఎస్ విజ్ఞప్తి

## పౌర స్వేచ్ఛను హరించే బిల్లు

ఇదొక క్రూరమైన ఆయుధం

విమర్శకుల నోళ్లు మూయించే కుట్ర

హేట్ స్పీచ్ బిల్లుపై కెటిఆర్ విమర్శలు





ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలి. ప్రతి ఇంటికీ తాగునీరు ఇవ్వాలని పథకం మొదలెడితే దాన్నీ పాడు చేశారు. ప్రతి ఒక్క కుటుంబానికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. ప్రతి ఇంట్లో ఎక్కడికక్కడ విద్యుత్ తయారు చేసుకునే అవకాశం కల్పించాం. ఎస్సీలు, ఎస్టీలకి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నాం. బీసీలకి రూ.20 వేలు రాయితీ ఇస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం.

## హైదరాబాద్,చెన్నైని మించి అమరావతి అభివృద్ధి

యువత రాజకీయాల్లోకి రావాలి...టిడిపి అవకాశం ఇస్తుంది

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యం

సూల్లూరుపేటలో టిడ్కో ఇళ్లను పంపిణీ

రాష్ట్రవ్యాప్తంగా 2,50,893 మందికి సొంతిల్లు

ఇండ్ల పండగ జరుగుతోందన్న సిఎం చంద్రబాబు

గత వైసిపిది పనికిమాలిన ప్రభుత్వం అంటూ విమర్శలు

మీ అందరిలో ఆనందం చూస్తుంటే, నా జన్మ ధన్యమైందని అనిపిస్తోందని అన్నారు. భవిష్యత్తులో మీకన్నీ శుభాలే జరగాలని, అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా. ఒకప్పుడు గుడిసెల్లో ఉండేవారం. ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు ఇవ్వాలని, పక్కా ఇళ్ల నిర్మాణాలకి యుగపురుషుడు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలనేది టీడీపీ సిద్ధాంతం. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. గత వైసిపి ప్రభుత్వంలో వ్యవస్థలని అస్తవ్యస్తం చేశారు. అన్నింటినీ సరిచేస్తున్నాం.





## మూలపేట పోర్టు 70శాతం పూర్తి చేశాం

వైసిపి క్రెడిట్ చోరీకి యత్నిస్తోంది

హోంమంత్రి వంగలపూడి అనిత



## లొంగిపోయిన మవోయిస్ట్ నారాయణరావు

వారికి పరిహారం అందిస్తామన్న డిజిపి

ఏపి నక్సల్స్ ఫ్రీ స్టేట్ అని ప్రకటన

మావోయిస్ట్ ఉద్యమం క నుమరుగైందన్న నారాయణ



## చివరి ధాన్యం గింజ వరకు కొంటాం

8గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు

కోవూరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రం

ఎమ్మెల్యే ప్రశాంతితో కలిసి పరిశీలించిన మంత్రి నాదెండ్ల

నెల్లూరు: చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ధాన్యం అమ్మిన ఎనిమిది గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు పడేలా చూస్తున్నామని మంత్రి అన్నారు. క్షేత్రస్థాయిలోనూ రైతులు.. డబ్బులు వేగంగా పడుతున్నాయని చెప్పడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేకంగా కల్లాలు ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. నెల్లూరు జిల్లా సాగు చాలా ప్రత్యేకమైనదని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే 40 నుంచి 60 రోజులు ఆలస్యంగా దిగుబడి వచ్చే ప్రాంతమిది అని చెప్పుకొచ్చారు. సోమవారం ఉదయం కోవూరు మండలం ఇనమడుగులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పొలాల్లో రైతులతో మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతుల నుంచి ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పక్కా ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నెల్లూరు జిల్లా నుంచి ఒక్క ధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదని, రైతులను నిలువునా ముంచేశారని ఆయన ఆరోపించారు. ధాన్యం కొనుగోలు విషయంలో అప్పటి నేతలు గోల్‌మాల్ చేసి రూ.82 కోట్ల మేర అవినీతి చేశారని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు వ్యవస్థలను క్రమబద్ధీకరిస్తున్నామని చెప్పారు. గత ఏడాది 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా, ఈ ఏడాది 2.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యం పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే 60 వేల మెట్రిక్ టన్నులు సేకరించామన్నారు. రైతులందరూ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని సూచించారు. రైతులకు తేమ సమస్య ఉందని, 22 శాతం తేమ ఉన్నా ధాన్యం తీసుకునేలా ఆదేశాలు ఇస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఆధునిక డ్రోన్లు ఇచ్చిన తరహాలో డ్రయర్లు కూడా రైతులకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. జిల్లాలోని రైస్ మిల్లులన్నీ వెంటనే బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వాలని, అలా చేయని పక్షంలో వాటిని బ్లాక్ లిస్ట్‌లో పెడతామని మంత్రి హెచ్చరించారు. మిల్లర్ల ద

అవకతవకలు, నిర్లక్ష్యం సహించేది లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# బంగారు గని వద్ద దాడి

## 70మంది మృత్యువాత

న్యూఢిల్లీ: దక్షిణ సూడాన్ మరోసారి మృత్యుఘోషతో విలవిలలాడిపయింది. రాజధాని జుటా శివార్లలోని ఓ బంగారు గని వద్ద తలెత్తిన వివాదంలో గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరపగా.. 70 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 'ఓ బంగారు గనిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ ఘటనలో 70 మందికిపైగా మరణించారు. అనేక మంది గాయపడ్డారు' అని పోలీసులు తెలిపారు. దక్షిణ సూడాన్ ప్రతిపక్ష పార్టీ 'సూడన్ పీపుల్స్ లిబరేషన్ మూవ్‌మెంట్ ఇన్ అపోజిషన్' ఈ దాడిని ఖండించింది. ప్రభుత్వ బలగాలే ఈ దుశ్చర్యకు పాల్పడ్డాయని ఆరోపించింది.

## పెరంబూర్ నుంచి విజయ్ నామినేషన్

చెన్నై: తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ పెరంబూర్ నియోజకవర్గం నుంచి పోటీకి సోమవారంనాడు నామినేషన్ వేశారు. తూర్పు తిరుచ్చి నుంచి కూడా ఆయన పోటీలో ఉన్నారు. పెరంబూర్‌లో నామినేషన్ వేసేందుకు వచ్చిన విజయ్‌ను చూసేందుకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున అక్కడకు వచ్చారు. నామినేషన్ అనంతరం పెరంబూర్‌లో ఓపెన్ టాప్ వాహనంలో ప్రచారం సాగించారు. డీఎంకే ఒక దుష్టశక్తి అని మరోసారి విజయ్ విమర్శించారు. డీఎంకే హయాంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మాదకద్రవ్యాల బెడద ఉందని ఉన్నారు. ఈ దుస్థితికి దుష్టశక్తి డీఎంకే, స్టాలిన్ కారణమని విమర్శించారు. తమిళనాడును తాము కాపాడతామని, సాఫీగా తన జీవితం సాగుతున్నప్పటికీ ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజాసేవతో వారి రుణం తీర్చుకుంటున్నానని చెప్పారు.

ప్రజలకు తాను అబద్దాలు చెప్పనని, వంచనకు పాల్పడనని విజయ్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మత్తుపదార్థాల వాడకాలతో హింసాత్మక దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. డీఎంకే దుష్టశక్తి పాలనలో భద్రత ఉందా? మీ పిల్లలు క్షేమంగా ఉండగలరా? మీరు ప్రశాంతంగా బతకగలరా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని లిక్కర్ కార్పొరేషన్ టీఏఎస్ఎంఏసీలో రూ.1,000 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. డీఎంకే ప్రభుత్వంలో భద్రత కానీ, ఉపాధి కానీ లేదని, టీవీకే 'విజిల్' గట్టిగా ఊది డీఎంకేను ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇకపోతే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి పోటీ చేస్తున్న టీవీకే అధినేత విజయ్ జోసెఫ్ తన ఆస్తుల వివరాలను వెల్లడించారు. పెరంబూర్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ఆస్తుల వివరాలను అఫిడవిట్‌లో

పొందుపరిచారు. మొత్తం రూ.404.58 కోట్ల విలువైన చరాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. బ్యాంకు డిపాజిట్లు, స్థిరాస్తులు, వాహనాలు వంటి ఇతర వివరాలనూ పొందుపరిచారు. నగదు రూపంలో తన వద్ద రూ.2 లక్షలు, భార్య సంగీత వద్ద రూ.1 లక్ష ఉన్నట్లు విజయ్ తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. వివిధ బ్యాంకుల్లో సేవింగ్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో రూ.213 కోట్లు ఉన్నట్లు తెలిపారు. తన వద్ద బీఎండబ్ల్యూ 530, బీఎండబ్ల్యూ ఐ7, టయోటా లెక్సస్ 350, టయోటా వెల్ల్÷ర్ వంటి ఖరీదైన కార్లు ఉన్నట్లు పేర్కొన్నారు. మారుతీ సుజుకీ స్విఫ్ట్, టీవీఎస్ ఎక్స్‌ఎల్ సూపర్ కూడా ఉన్నట్లు విజయ్ పేర్కొనడం గమనార్హం. వాహనాల మొత్తం విలువ రూ.14.35 కోట్లుగా పేర్కొన్నారు. తన వద్ద 883 గ్రాముల బంగారం విలువ ఉందని, దాని విలువ సుమారు రూ.1.20 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. రూ.15 లక్షల విలువైన వెండి వస్తువులు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇవి కాకుండా రూ.198 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నట్లు విజయ్ తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇందులో కొన్ని సొంతంగా కొనుగోలు చేసినవి కాగా.. మరికొన్ని వారసత్వంగా సంక్రమించినవి ఉన్నాయి. భార్య సంగీత పేరు మీద రూ.15 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. తనకు అప్పులు ఏవీ లేవని తెలిపారు. స్వయం ఉపాధి, వడ్డీ, ఆస్తుల నుంచి వచ్చే అ÷-దదె ఆదాయాలను తన ప్రధాన ఆదాయ వనరులుగా పేర్కొన్నారు. 234 శాసనసభ స్థానాలున్న తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

## లాకర్ వస్తువులకు బీమా సౌకర్యం కుదరదు

న్యూఢిల్లీ: బ్యాంకు లాకర్లలో భద్రపరిచిన విలువైన వస్తువుల బీమా కవరేజీ కుదరదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. ఈ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. లాకర్లలో దాచిన వస్తువులను బ్యాంకు అధికారులు చూడరని, వాటిని రికార్డు చేయరని స్పష్టం చేశారు. కాబట్టి విలువ ఆధారంగా బీమా కవరేజీ అందించడం సాధ్యం కాదని తేల్చిచెప్పారు. ఈ మేరకు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు ఈ అంశాన్ని (ఃజీన్గీ÷నీఙీసబ) లేవనెత్తగా ఆర్థిక మంత్రి దీనిపై స్పందించారు. 'లాకర్లలోని వస్తువులను బ్యాంకు సిబ్బంది తనిఖీ చేయలేరు. అలా చేయడం బ్యాంకు రూల్స్‌కి విరుద్ధం. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం.. దొంగతనం, అగ్నిప్రమాదం, బ్యాంకుల్లో మోసాలు వంటి సందర్భాల్లో నష్టం వాటిల్లితే పరిహారం అందిస్తాయి. లాకర్ వార్షిక అ÷-దదెకు 100 రెట్లు పరిహారం చెల్లిస్తున్నాయి' అని ఆమె గుర్తుచేశారు. లాకర్లలోని వస్తువులను బ్యాంకులు తనిఖీలు చేయలేవు కాబట్టి విలువ ఆధారంగా పరిహారం అందించడం సాధ్యంకాదని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి బీమా కవరేజీకి సంబంధించి కొత్త ప్రతిపాదనలేవీ పరిశీలనలో లేవని మంత్రి తెలిపారు.

## చర్చల ద్వారా సమస్యల పరిష్కారం

న్యూఢిల్లీ: చర్చల ద్వారానే ఏ సమస్యకైనా పరిష్కారం సాధ్యమని.. తుపాకులతో కాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ప్రజలను చంపేవారు దేశభక్తులు ఎలా అవుతారని ప్రశ్నించారు. నక్సలైట్లు తమ సిద్ధాంతాన్ని కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నారు' అని అమిత్ షా తెలిపారు. నక్సలైట్లకు ఆదర్శం భారతీయులెవరూ కాదు.. వారికి మావో ఆదర్శమని అమిత్ షా పేర్కొన్నారు.పార్లమెంట్‌లో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడితే ప్రజాస్వామ్యం అంటారు కానీ హింసను ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. కాంబోడియా, పెరూ, కొలంబియాలో భయంకర రక్తపాతం జరిగిందని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి మావోయిస్టు సిద్ధాంతాలు, విధానాలు తీవ్ర ఆటంకం అన్నారు. మావోయిస్టుల రక్తపాత సిద్ధాంతాన్ని ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు. బస్తర్‌లో నక్సల్స్ అనేక ఏళ్లపాటు సమాంతర ప్రభుత్వం నడిపారు. ఆయుధాలు వీడాలని బస్తర్ వెళ్లి పలుసార్లు కోరాం' అని అన్నారు. నక్సలిజం నశించాలని గిరిజనులు కూడా కోరుకుంటున్నారని అమిత్ షా స్పష్టం చేశారు. 'నక్సలిజంపై పోరులో ప్రజలు కూడా మాకు అండగా నిలిచారు. వేల మంది సైనిక బలగాలు, పోలీసులను నక్సల్స్ చంపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం. ఇప్పుడు ప్రతి ఒక్కరూ అభివృద్ధినే కోరుకుంటున్నారు.. హింస కాదు. బస్తర్ యువకులను కలిశా.. వాళ్లందరూ నక్సలిజాన్ని వ్యతిరేకించారు. ప్రస్తుత సమాజంలో నక్సలిజానికి తావు లేదు. ఎన్డిఎ పాలనలో మారుమూల ప్రాంతాల్లోనూ అభివృద్ధి జరుగుతోంది. నక్సలైట్ల ఎజెండాలో అభివృద్ధి అన్నది లేదు. నక్సలైట్లు తమ ఉనికి కోసమే పోరాడుతున్నారు.

నక్సలైట్లు.. భగత్‌సింగ్, బిర్సాముండా కారు. వాళ్లతో నక్సలైట్లను పోల్చకూడదు. 'రోడ్లు, విద్యుత్ వంటి సదుపాయాలు లేకుండా గిరిజన ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయి.

# పొంగులేటిని బర్తరఫ్ చేయండి

హైదరాబాద్: ప్రతిపక్షాన్ని సీఎం రేవంత్‌రెడ్డి బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అంశంలో సభా సంఘం వేయాలని కోరితే సీఐడీని అడ్డుపెట్టుకుని మంత్రి పొంగులేటిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పార్టీ నేతలతో కలిసి లోక్‌భవన్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కేటీఆర్ కలిశారు. ఈ సందర్భంగా పొంగులేటిపై ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ పెద్దలే గద్దలుగా మారి అవినీతికి పాల్పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఈ అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని.. స్వతంత్ర విచారణకు ఆదేశించాలని కోరినట్లు చెప్పారు. మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలని గవర్నర్‌ను కోరామన్నారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు భేటీ అయ్యారు. లోక్ భవన్‌కు వెళ్లిన బీఆర్ఎస్ బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



మైనింగ్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు వినతి పత్రం అందజేశారు. హైకోర్టు జడ్జితో విచారణ చేయించాలని విజ్ఞప్తి చేశారు. వేల కోట్ల ప్రజా సంపదను మంత్రి పొంగులేటి అక్రమ మైనింగ్ ద్వారా కొల్లగొడుతున్నారని బీఆర్ఎస్ శాసన సభా పక్ష బృందం ఆరోపించింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీష్ రావు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఆదివారం కూడా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్ వ్యవహారంపై అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. మంత్రి పొంగులేటి రాఘవ కన్‌స్ట్రక్షన్ ద్వారా అక్రమ మైనింగ్?కు పాల్పడుతూ ప్రభుత్వానికి ఆదాయానికి గండి కొడుతున్నారని బీఆర్ఎస్ ఆరోపించింది. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ మైనింగ్‌పై వ్యవహారాలపై హౌస్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది.

ఈ నేపథ్యంలో గత పదేండ్ల కాలంలో జరిగిన ప్రతి అక్రమ మైనింగ్‌పై పూర్తిస్థాయిలో సీబీ సీ-ఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్టు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# హైదరాబాద్,చెన్నైని మించి అమరావతి అభివృద్ధి

తిరుపతి: రాజధాని అమరావతిని హైదరాబాద్, చెన్నై కంటే గొప్పగా తయారు చేసే బాధ్యత మేము తీసుకుంటాం అని సిఎం చంద్రబాబు అన్నారు. యువతకు ఇదే ఆహ్వానం. టీడీపీలోకి వస్తే అవకాశాలు కల్పిస్తాం అన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలన్నారు. వైసీపీలాంటి పనికిమాలిన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ప్రజలకు కోపం రావడం వల్లే వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట వేదికగా 2.50 లక్షల ఇళ్లను లబ్దిదారులకు సీఎం నారా చంద్రబాబు నాయుడు పంపిణీ చేశారు. 2,50,893 పేద కుటుంబాలకు ఇళ్లను పంపిణీ చేసి వారితో గృహ ప్రవేశం చేయించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇంత భారీ మొత్తంలో గృహ ప్రవేశాలు చేయించడం ఇది రెండోసారి. మొదటి విడత కింద 12 నవంబర్ 2025న 3,00,192 ఇళ్లను పంపిణీ చేసింది. తాజాగా నేడు 1,00,875 టిడ్కో ఇళ్లతోపాటు మరో 1,50,018 ఇళ్లను మొత్తం 2,50,893 గృహాలను పేదలకు సీఎం చంద్రబాబు సర్కార్ అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..'మార్చి నెలలో మొన్ననే ఉగాది, నిన్న రంజాన్ జరుపుకున్నాం. ఇవాళ 2,50,893 మందికి ఇళ్ల పండుగ జరుపు కుంటున్నాం. ఇది ఒక చరిత్ర. ధనికవర్గాలు ఉండే మాదిరిగా టిడ్కో ఇళ్లని నిర్మించిన ఘనత టీడీపీదే. మంచి ఇళ్లు




కడితే పాడు చేశారు. పేదల పొట్ట కొట్టారు. ఈ ఏడాది చివరికి పది లక్షల ఇళ్లు ప్రజలకి అందివ్వడమే లక్ష్యం అన్నారు. గత ప్రభుత్వం ప్రజావేదిక విధ్వంసంతో మొదలెట్టి రాష్ట్రం మొత్తాన్ని విధ్వంసం చేసింది. ఎక్కడ చూసినా అవినీతి, అధికార దుర్వినియోగం. రూ.174కోట్లు లబ్దిదారులు కడితే వాటినీ మాయం చేశారు. 82 వేల కుటుంబాలకి ఆ డబ్బును అకౌంట్లలో వేస్తాం. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులని దారి మళ్లించారు. నివాస యోగ్యంకాని స్థలాల్లో ఇళ్లు కట్టించారు. వైజాగ్‌లో ప్యాలెస్ నిర్మించుకున్నారు కానీ పేదలకి ఇళ్లు ఇవ్వడానికి మనసు రాలేదు. అంత పనికిమాలిన ప్రభుత్వాన్ని నేను నా జీవితంలో చూడలేదు. పేదలు ఉండాల్సింది మురికివాడల్లో కాదు. ఇలాంటి టిడ్కో ఇళ్లలో ఉండాలి. మీలో ఆశలు చిగురించాలి. ఇంటి జాగాలేని వారికి జాగా ఇస్తాం. బ్రహ్మాండంగా ఇళ్లు కట్టించి, పేదలకి ఒక ఆస్తి కల్పిస్తాం. ప్రతి ఇంటికీ అౌఆ కనెక్షన్ ఉండాలి. దానికి కూడా రాయితీ ఇస్తాం. ఈ ఏడాది 5 లక్షల మంది మహిళలని పారిశ్రామికవేత్తలని చేస్తాం. రాబోయే ఎన్నికల్లో మహిళలకి సీట్లు పెరగబోతున్నాయి. వైసీపీ పాలనలో పోలవరాన్ని నాశనం చేశారు. గోదావరి పుష్కరాలకంటే ముందుగానే పోలవరాన్ని పూర్తి చేస్తాం. ఏప్రిల్ నుంచి ఆకస్మిక తనిఖీలు చేస్తాం. బాగా పనిచేయని అధికారులను ప్రజల ముందే నిలదీస్తాం. ప్రజలు మెచ్చేలా నాయకులు, అధికారులు పనిచేయాలి. ఎమ్మెల్యేల పనితీరు బాగాలేకపోతే ఊరుకునేది లేదు. టెక్నాలజీ ఉపయోగించి సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాం. పెన్షన్ల పంపిణీని రియల్‌టైమ్ మానిటర్ చేస్తున్నాం. బాగా పనిచేస్తున్న అధికారులను అభినందిస్తాం. పనిచేయని అధికారులతో పని చేయించడం మా బాధ్యతని అన్నారు.

## పౌర స్వేచ్ఛను హరించే బిల్లు

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'తెలంగాణ హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ (ప్రివెన్షన్) బిల్లు' పై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లును పౌర స్వేచ్ఛను హరించే ఒక 'క్రూరమైన ఆయుధం'గా కేటీఆర్ అభివర్ణించారు. సోమవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం తన విమర్శకుల నోళ్లు మూయించేందుకే ఇటువంటి నిరంకుశ చట్టాలను తీసుకువస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చితే రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛకు, ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు వాటిల్లుతుందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక సామరస్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యతే అయినప్పటికీ, ఈ బిల్లులోని నిబంధనలు అత్యంత అస్పష్టంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. 'అమలు యంత్రాంగం ఆధారాల కంటే అధికారుల వ్యక్తిగత అభిప్రాయాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేలా ఈ బిల్లు రూపకల్పన జరిగింది. ఇది కచ్చితంగా దుర్వినియోగానికి దారితీస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. బిల్లులో ఉపయోగించిన 'వ్యతిరేక భావాలు ప్రేరేపించడం','సామాజిక సమగ్రతను దెబ్బతీయడం' వంటి పదాలకు స్పష్టమైన న్యాయ పరిమితులు లేవని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలను లక్ష్యంగా చేసుకునేందుకే ఈ పదజాలాన్ని పొందుపరిచారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయాలను విమర్శిస్తే వాటిని 'ఫేక్ న్యూస్'గా ముద్రవేసి జైలుకు పంపే ప్రమాదం పొంచి ఉందన్నారు.

శ్రేయా సింఘల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేశారు. కేవలం ప్రత్యక్ష హింసకు ప్రేరేపించే మాటలపైనే నియంత్రణ ఉండాలని, విమర్శ లేదా వ్యంగ్యం శిక్షార్హం కాదని కోర్టు స్పష్టం చేసిందని ఆయన తెలిపారు. ఈ పరిమితిని మించి చట్టాలు చేయడం ఆర్టికల్ 19(1)(జీ) ప్రకారం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని స్పష్టం చేశారు. ఏడు నుంచి పది సంవత్సరాల వరకు జైలు శిక్షలను ప్రతిపాదించడం ద్వారా ప్రజల్లో భయోత్పాతాన్ని సృష్టించాలని ప్రభుత్వం చూస్తోందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జర్నలిస్టులు, విద్యార్థులు, సామాన్యులు తమ అభిప్రాయాలను పంచుకోవాలంటేనే భయపడేలా ఈ శిక్షలు ఉన్నాయి. ఇప్పటికే దేశంలో హేట్ స్పీచ్‌పై తగినన్ని చట్టాలు ఉండగా, అదనంగా ఈ చట్టం తీసుకురావడంలో ఆంతర్యం ఏమిటి..?'అని కేటీఆర్ ప్రశ్నించారు. వెంటనే ఈ బిల్లును పున: పరిశీలించాలని, ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ అణచివేత ధోరణిని వీడాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆళ్లకు హైకోర్టులో చుక్కెదురు

### మూడు పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు

అమరావతి: ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో వైసీపీ నేత, మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన మూడు పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని, విజయవాడ ఏసీబీ కోర్టు నుంచి ఎంపీ, ఎమ్మెల్యేల ప్రత్యేక కోర్టుకు కేసును బదిలీ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని వైసీపీ నేత పిటిషన్ వేశారు. అలాగే ఈ కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆళ్ల రామకృష్ణారెడ్డి వేర్వేరుగా వ్యాజ్యాలను దాఖలు చేశారు. ఈ పిటిషన్లంటిపై హైకోర్టులో విచారణ జరిగింది. దాదాపు మూడు వారాల పాటు విచారణ జరిగిన అనంతరం సోమవారం ఉదయం ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఈ వ్యాజ్యాలన్నింటినీ కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. అలాగే వ్యాజ్యాల విచారణార్హతపై కూడా ఇటీవల న్యాయస్థానంలో వాదనలు ముగిశాయి. ప్రభుత్వం తరఫున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. ఇలాంటి పిటిషన్లకు విచారణార్హత లేదని సిద్ధార్థ లూథ్రా వాదించారు. ఈ వాదనలు

పరిగణలోకి తీసుకున్న ఏపీ హైకోర్టు.. ఈ పిటిషన్లకు విచారణార్హత లేదంటూ వేర్వేరుగా దాఖలు చేసిన మూడు పిటిషన్లను డిస్మిస్ చేసింది.

## నవనీత కృష్ణాలంకారంలో రాములవారు

ఒంటిమిట్ట: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం ఉదయం నవనీత కృష్ణాలంకారంలో రాములవారు ముగ్ధమనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.పురాణాల ప్రకారం.. కృష్ణుడు వెన్నదొంగ. రేపల్లెలో బాలకృష్ణుడు యశోదమ్మ ఇంట్లోనే గాక అందరి ఇళ్లలోకి వెళ్లి వెన్న ఆరగించేవారు. ఈ చిన్నికృష్ణుడి లీలలను గుర్తు చేస్తూ రాములవారు వెన్నకుండతో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఇదిలావుంటే ఏప్రిల్ 1వ తేదీన ఎంతో ప్రతిష్టాత్మకంగా ఒంటిమిట్టలో జరిగే శ్రీ సీతా రాముల కల్యాణానికి విచ్చేసే భక్తులకు అందించేందుకు 85 వేల తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలను సిద్ధం చేశారు. తిరుమలలోని శ్రీవారి సేవా సదన్ 1లో శ్రీవారి సేవకుల సహకారంతో లడ్డూల ప్యాకింగ్‌ను టీటీడీ ఒక బృహత్కార్యక్రమంగా నిర్వహించింది. ఈ లడ్డూల ప్యాకింగ్ కార్యక్రమంలో సుమారు 300 మంది శ్రీవారి సేవకులు అపార భక్తి, శ్రద్ధలతో పాల్గొన్నారు. తిరుమల ఎస్టేట్స్ అధికారి,డిప్యూటీ ఈవో వెంకటేశ్వరులు ఆధ్వర్యంలో లడ్డూ ప్యాకింగ్ నిరంతరాయంగా సాగింది. లడ్డూల ప్యాకింగ్, లోడింగ్, రవాణా వంటి అన్ని కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు.

## మూలపేట పోర్టు 70శాతం పూర్తి చేశాం

విజయనగరం: ఏపీలో లా అండ్ ఆర్డర్ విషయంలో పటిష్ఠంగా పని చేస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఈవ్ టీజింగ్ జరగకుండా శక్తి టీమ్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. సోమవారం హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. మూలపేట పోర్టు 70 శాతం పూర్తి చేసింది కూటమి ప్రభుత్వమే అని అన్నారు. ప్రతీ విషయంలో 'క్రెడిట్' చోరీ చేయాలని వైసీపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. 'మాది పని చేస్తున్న ప్రభుత్వం.. వాటాలు అడగని ప్రభుత్వం' అని తేల్చిచెప్పారు. గతంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో చాలా ప్రాజెక్టులను ఎత్తేసిన పరిస్థితి ఏర్పడిందని అనిత విమర్శించారు. వైసీపీ వాళ్లు వాటాలు, భాగస్వామ్యం అడిగారు కాబట్టే చాలా ప్రాజెక్టులు వెనక్కి వెళ్లిపోయాయన్నారు. రాజధాని అమరావతిపై మండలిలో కూడా తీర్మానం చేయాలని వైసీపీ నేతలు చెబుతున్నారని.. ఇంతకీ వారు రాజధానిగా అమరావతిని ఒప్పుకుంటున్నారా? లేదా? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ స్వాగతిస్తే ఎందుకు అసెంబ్లీకి రావట్లేదని నిలదీశారు.

## ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి పలుకుబడిని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. భూమి బౌండరీలను మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గంలో వేల ఎకరాలు కబ్జా చేస్తున్నారని తెలిపారు. అధికారులను అడ్డుపెట్టుకుని అరాచకపర్వం చేపడుతున్నారని మండిపడ్డారు. కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారని అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో కేటీఆర్ సహా, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పర్యటించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ కబ్జా బాధితులను పరామర్శించారు. భూ కబ్జాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాడుతుందని బాధితులకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వట్టనాగులపల్లిలో సతీశ్ షా కుటుంబం 60 ఏళ్లుగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రూ.1400 కోట్ల విలువ చేసే భూమిపై పొంగులేటి కన్ను పడిందని పేర్కొన్నారు. స్థలం ఇచ్చే ఉద్దేశం లేదని షా కుటుంబం తెలిపిందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డులో మీ ల్యాండ్ పోయిందని బెదిరింపులకు గురి చేశారని చెప్పారు. ఓ అక్రమార్కున్ని అడ్డం పెట్టుకుని 27 ఎకరాల భూమిని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జేసీబీలతో వచ్చి గోశాలను కూల్చేశారని.. కాంపౌండ్ వాల్ కూలగొట్టారని అన్నారు. సతీశ్ షాను ఇక్కడే సజీవంగా పాతిపెడతామని బెదిరించారని తెలిపారు. అజీబుల్లా ఖాన్ అనే సిన్సియర్ అధికారి వీరికి రక్షణ కల్పించారని పేర్కొన్నారు. తెల్లారే ఆ నిజాయితీ పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేశారని చెప్పారు. దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నామని వట్టినాగులపల్లి బాధితుడు సతీశ్ షా తెలిపారు. 1968 నుంచి భూములను సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. పొంగులేటి హర్ష రెడ్డి వచ్చి రోడ్డుకు స్థలం ఇవ్వాలని అడిగాడని చెప్పారు. అందుకు నిరాకరించడంతో కొన్ని రోజుల తర్వాత శ్రీనివాస్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా మా భూమి సర్వే చేయించాడని అన్నారు. సర్వే నోటీసులను హైకోర్టు కూడా కొట్టివేసిందని పేర్కొన్నారు. మా మనుషులపై దాడులు చేసి గూండాలు బెదిరించారని తెలిపారు.

## ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లు కట్టిచ్చాం

### విజయవాడలో టిడ్కో ఇళ్ల పంపిణీలో బోండా ఉమ

విజయవాడ:టిడ్కో ఇళ్లలో ఉన్న 10 శాతం వసతులు కూడా సెంట్‌లో కట్టిన ఇళ్లలో లేవని ఎమ్మెల్యే బొండా ఉమ అన్నారు. సోమవారం విజయవాడ సమీపంలోని జక్కంపూడిలో టిడ్కో ఇళ్ల ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోండా ఉమ, గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ.. ఈ ఇళ్ల నిర్మాణం కోసం గత 5 ఏళ్లలో ఎన్నో బాధలు, కష్టాలు పడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను ఇచ్చామన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లు రద్దు చేసుకోమని బలవంతం చేశారని.. కానీ చాలా మంది ప్రజలు వారి అబద్ధపు మాటలు నమ్మకుండా నిలబడ్డారని ఎమ్మెల్యే బొండా ఉమ తెలిపారు. పార్టీలకు అతీతంగా టిడ్కో ఇళ్లకు లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. 2019 - 24 మధ్య జగన్ హయాంలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని విమర్శించారు. జగన్ వైరస్ వల్ల అన్ని వ్యవస్థలు కుంగిపోయాయని వ్యాఖ్యలు చేశారు. వ్యవస్థలను గాడిలో పెట్టడానికి ఇంత కాలం పట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. సొంత ఇంటిని సాకారం చేస్తున్న ప్రభుత్వానికి కలెక్టర్ లక్ష్మీశా కృతజ్ఞతలు తెలియజేశారు. రోడ్లు, డ్రైనేజ్, నీటి సదుపాయం సహా అన్ని వసతులు కల్పించామని చెప్పారు.

## లొంగిపోయిన మవోయిస్ట్ నారాయణరావు

అమరావతి:మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు చెన్నూరు నారాయణ రావు అలియాస్ సోమన్న ఏపీ డీజీపీ ముందు లొంగిపోయారు. దాదాపు 36 సంవత్సరాలుగా మావోయిస్టు పార్టీలో కీలక పాత్ర పోషించిన నారాయణ సహా మొత్తం 9 మంది సభ్యులు పోలీసుల ఎదుట లొంగి పోయారు. లొంగిపోయిన వారిలో ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ, డివిజనల్, ఏరియా కమిటీలకు చెందిన మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టుల లొంగుబాటుపై ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టు కార్యకలాపాలు ముగింపు దశకు చేరుకున్నాయని, ఏపీ ఇప్పుడు నక్సల్స్ ఫ్రీ స్టేట్ అని డిజిపి అన్నారు. అందరి కృషితో ఇది సాధ్యమైంది. కాల్పులు కూడా జరిగాయి, లొంగుబాట్లు కూడా జరిగాయి. మా పిలుపునకు స్పందించి 9 మంది లొంగిపోయారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరఫున అన్ని రకాల సదుపాయాలు అందిస్తామని వెల్లడించారు. చెన్నూరు నారాయణకు ప్రభుత్వం నుంచి రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందుతుంది. మిగతా వారికి 24.20 లక్షలు అందిస్తున్నాం' అని చెప్పారు. మావోయిస్టు అగ్రనేత గణపతి కార్యకలాపాలు కూడా రాష్ట్రంలో లేవని

తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో శాంతి, భద్రతలు మరింత బలపడుతున్నాయని అధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా మావోయిస్టు నారాయణ మాట్లాడుతూ.. గతంలో పోలిస్తే ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారాయని చెప్పారు. దేశంలో మావోయిస్టు ఉద్యమం ఇప్పుడు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. సాయుధ పోరాటాన్ని వదిలి.. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని తాను లొంగిపోయినట్లు నారాయణ చెప్పుకొచ్చారు. 1990లో ఉద్యమంలో ప్రజా ఉద్యమానికి ఆకర్షితులు అయ్యాను. అప్పుడే మావోయిస్టు పార్టీలో చేరాను. పార్టీ తీర్మానాలకు అనుకూలంగా పనిచేశాను.

ఉత్తేజిత దినపత్రిక



# పేదవాడి ఆకలి తీర్చడమే ఎన్టీఆర్ టిడిపి లక్ష్యం:- మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ

## తెలుగు ప్రజలందరికీ 44వ టిడిపి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు

**ఆత్మకూరు ఉత్తేజిత**



పాములపాడు:- పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, సింగపూర్ తెలుగు సమాజానికి వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేశారు. మొదట మాజీ సర్పంచ్ టేకురి రామసుబ్బమ్మ నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీకి జై కొడుతూ ఉత్సాహంగా పార్టీ జెండా ఆవిష్కరించి ఆవిర్భావ వేడుకలను ప్రారంభించారు. భారీ కేకును కటింగ్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని ఘనంగా సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏర్పాటు చేసిన సభలో స్టేట్ సివిల్ సప్లై తెలుగువారి ఆత్మగౌరవానికి నిలువుటద్దం తెలుగుదేశం పార్టీ అని అన్నారు. “పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యంగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా నందమూరి తారకరామారావు 44 ఏళ్ల క్రితం ఈ పార్టీని స్థాపించారని . నాటి నుండి నేటి వరకు టీడీపీ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిందని తెలిపారు. “నాడు ఎన్టీఆర్ వేసిన పునాదిపై, నేడు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు . అభివృద్ధికి సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని . కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో ప్రజల వద్దకు ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లాలని తెలిపారు. ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీ జెండాను మోసిన కార్యకర్తలే బలం అని అన్నారు. త్యాగాల వల్లే పార్టీ నేడు ఈ స్థాయిలో ఉందని సీనియర్ నాయకుల అనుభవం, యువ నాయకత్వ ఉత్సాహం కలిసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనలో అందరూ భాగస్వాములు కావాలని చేకూరి రామసుబ్బమ్మ పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుండి క్రమశిక్షణతో, నిబద్ధతతో పార్టీని నమ్ముకుని పనిచేస్తున్నారని తెలిపారు. పార్టీ అభివృద్ధిలో వారి పాత్ర చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ)ఆల్ఫ్రైడ్,మాజీ ఎంపీటీసీ శివకుమార్,బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్,వేమా రెడ్డి,రమేష్ రెడ్డి,రత్నాకర్,బాలకృష్ణ ఆచారి, చిన్నస్వామి ఆచారి ,యువరాజు, బోనాల భాస్కర్,టేకూరి భాస్కర్,నాగేశ్వర నాయక్,నెంబర్ లక్ష్మన్న,జీవన్న,ప్రసన్న కుమార్,జనసేన శేషు,శీలం శ్రీనివాసులు,చిరంజీవి గౌడ్,కిరణ్, సుబ్బారావు,శేషిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి: రైతు సేవా సంఘం

**ఆత్మకూరు ఉత్తేజిత**



ఆత్మకూర్ : ఏప్రిల్ 17 నుండి 19 వరకు నంద్యాల పట్టణంలో జరుగుతున్న సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సిఐటియు రాష్ట్ర 17వ మహాసభలు జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ ఆత్మకూరు రైతు సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని నంద్యాల టర్నింగ్ దగ్గర విరాళాలు సేకరించడం జరిగింది.

ఈ సందర్భంగా రైతు సేవా సంఘం గౌరవ అధ్యక్షులు బైరాపురం రహం, అధ్యక్షులు మోమిన్ మునీర్ భాష, రైతు భరోసా మాజీ చైర్మన్ బైరాపురం మహబూబ్ బాషా లు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక మైత్రిని వర్ధిల్లాలి అని ఐక్య పోరాటాలు నిర్వహిస్తున్నారు. రైతుల మెడకు ఉరితాడు కానున్న మూడు నల్ల చట్టాలను రద్దు చేసేందుకు ఢిల్లీ నడిబొట్టున జరిగిన కార్మిక, కర్షక ఐక్య సంఘటన ఆధ్వర్యంలో జరిగిన పోరాటాల వల్ల మోడీ ఒక అడుగు వెనక్కు వేయడం జరిగిందని అన్నారు. కార్మిక వర్గం అనేక పోరాటాలు నిర్వహించి బలిదానం చేసి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సిఐటియు నిర్వహిస్తున్న పోరాటాలకు ఆత్మకు రైతు సేవా సంఘం ఆత్మకూరు రైతు సేవా సంఘం తమ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అన్నారు. ఈ తరుణంలో నంద్యాల పట్టణంలో జరుగుతున్న సిఐటియు రాష్ట్ర మహాసభలు జయప్రదానికై తమ వంతు విరాళాలు అందించిన దాతలు అందరికీ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు ఏ. రణధీర్, కార్యదర్శి డి రామ్ నాయక్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి వీరన్న, రైతులు టైగర్ బాబు, ముసలిమడుగు రసూల్, కవ్వ ఖాదర్, దుబ్బ లింగమూర్తి, కోటన్న, గొల్ల కృష్ణ, రాజా మధ్ గారి షర్ఫుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2, 3వ తేదీలలో కంబాలపల్లె మస్తాన్ వలి ఉరుసు:-ముజావర్లు ఎస్.కరీముల్లా, ఎస్.మస్తాన్ వ

**ఆత్మకూరు ఉత్తేజిత**




పాములపాడు:-పాములపాడు మండలంలోని, కంబాలపల్లె గ్రామంలో ఏప్రిల్ 2, 3వ తేదీలలో 68వ మస్తాన్ వలి దర్గా ఉరుసు మహోత్సవము నిర్వహిస్తున్నట్లు ముజావర్లు ఎస్.కరీముల్లా, ఎస్ మస్తాన్ వలి, కమిటీ పెద్దలు కర్నూలు ఎస్.మహబూబ్ సాహెబ్, ఎర్రగూడూరు మంజుల వెంకటస్వామి కుమారులు, నందికొట్కూరు కే.కే.లింగన్న, ఆత్మకూరు టీ.మౌలాలి, గడివేముల ఎస్.ఖాజా హుస్సేన్, నాగలూటి ఎస్.షరీఫ్, రహిమాన్, పాములపాడు గాజుల నన్నేసా, తదితరు కమిటీ సభ్యులు మీడియా విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ముజావర్లు ఎస్.కరిముల్లా, ఎస్.మస్తాన్ వలి లు మాట్లాడుతూ ఏప్రిల్-2వ తేదీ గురువారం రాత్రి గంధం కార్యక్రమం ఉంటుందని, ఏప్రిల్ 3వ తేదీ శుక్రవారం ఉరుసు మహోత్సవము ఉంటుందని, రాత్రి 7 గంటలకు అన్నదాన కార్యక్రమం, ఇదే రోజు రాత్రి 10 గంటలకు ఖవ్వాలి కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఏప్రిల్- 4వ తేదీ శనివారం ఉదయం- 7 గంటలకు జియారత్ నందు భక్త గ్రేసరులకు, సోదర, సోదరీమణులకు, గ్రామ పెద్దలకు కమిటీ కార్యవర్గ సభ్యులు తీర్థ ప్రసాదములు పంచడం జరుగుతుందన్నారు. కనుక హిందూ, మహమ్మదీయ, క్రైస్తవ మతస్తులందరూ కుల, మతాలకతీతంగా పాల్గొని ఈ ఉరుసు మహోత్సవాన్ని జయప్రదం చేయవలసిందిగా అందరిని కోరుచున్నాము.

# జెరూషలేము శాలలో లియేసుక్రీస్తు రాజుగా విజయోత్సవంతో ప్రవేశించిన రోజు ఈ మట్టల ఆదివారం బ్రదర్ శాంసన్ ఎఫ్రా

**ఆత్మకూరు ఉత్తేజిత**




జెరూషలేము శాల ఆధ్వర్యంలో సుమారు 3500 మంది క్రైస్తవులతో కలిసి మట్టల ఆదివారం విజయోత్సవ ర్యాలీ పాములపాడు: పాములపాడు మండల కేంద్రంలోనీ, జెరూసలేం శాల మినిస్ట్రీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన మట్టల ఆదివారం విజయోత్సవం ర్యాలీ నిర్వహించారు. జెరూసలేం మినిస్ట్రీ సంఘ వ్యవస్థాపకుడు బ్రదర్.శాంసన్ ఎఫ్రా మరియు సిస్టర్.పాస్టరమ్మ.మణిమాల ల ఆధ్వర్యంలో మిట్టకందాల రోడ్డులో ఉన్న వైయస్సార్ కాలనీ నుండి పాములపాడు ఏఎన్ఆర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ వరకు జెరూసలేం శాల మినిస్ట్రీ వ్యవస్థాపకులు, మరియు సంఘస్తులు, సుమారు 3500 మంది విశ్వాసులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు.బ్రదర్ శాంసన్ ఎఫ్రా మాట్లాడుతూ మట్టల ఆదివారం మొక్క ప్రాముఖ్యత ఏమిటంటే

ఈరోజు మన మండలకేంద్రమైన పాములపాడులోని, జెరూషలేము శాలలో మనము అందరం కలిసి కట్టుగా యేసుక్రీస్తు చేసిన అనేక అద్భుత కార్యాలు బట్టి మనము యేసుక్రీస్తు ఈ పండుగ గురించి

మట్టల ఆదివారం.. సుమారు 2000 సంవత్సరాల క్రితం యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చి అనేక రోగులకు గుడ్డివారికి, మరియు దయ్యం పట్టిన వారికి మరియు అనేక కుష్ట రోగులకు స్వస్థత పరిచిన ఏసుక్రీస్తు ఇంకా అనేక బంధకాల్ లో ఉన్నటువంటి వారికి కూడా యేసుక్రీస్తు రక్షించి స్వస్థత పరిచాడు మరణ పడకలో నుండి అనేకమంది రోగులకు సజీవ లెక్కల్లో తీసుకురావడం అది ఒక ఒకే ఒక్కరికి సాధ్యం నిజమైన దేవుడు యేసుక్రీస్తు అని చెప్పడం జరిగింది. తన మరణానికి ముందు వారంలో జెరూషలేము పట్టణంలోకి ప్రవేశిస్తారు. ఆ సమయాన ప్రజలు ఆయనకు స్వాగతం పలుకుతూ తమ వస్త్రాలను , ఖర్జూర కొమ్మలను, మట్టలను, దారిలో పరచి హోసన్నా రక్షించు అని జయధ్వానాలు చేశారు.కాబట్టి ఈ ఆదివారం నుండే పవిత్రవారం లేదా శ్రమల ఆదివారం అని కూడా అంటాము. యేసు సిలువ మరణం మరియు పునరుత్తనానికి ముందు వచ్చే కీలకమైన రోజు ఈరోజు. యేసుక్రీస్తు రాజ కుమారుడిగా ఆహ్వానించిన సంప్రదాయం గుర్తుకు చేసుకునే రోజు మరియు ఖర్జూర మట్టలు యొక్క అర్థం నీతిమంతులకు సాదృశ్యంగా ఉంటుంది.. క్రైస్తవులు, మరియు పెద్దలు, పిల్లలు , సేవకులు, దైవసేవకులు యేసు విశ్వాసులు పెద్ద ఎత్తున యేసు నామమున విజయోత్సవంతో ఊరేగించబడిన యేసు రాజు నామమును గొప్ప చేసిన జనులు.ఈ మట్టల ఆదివారం యొక్క విశిష్టత మనము మన హృదయాన్ని దేవుడు యేసుక్రీస్తు కి సమర్పించుకోవాలి. ప్రజలు తాటి మట్టలు పరచి ఎలా స్వాగతం పలుకుతారో మన హృదయాల్లో కూడా మన జీవితాల్లో మన కుటుంబాల్లో వెలుగులు నింపాలి అంటే మనము మన హృదయాల్లో దేవుడి చేర్చుకోవాలి. చెడు అలవాట్లకు బానిసలు కాకుండా దేవుడు సన్మార్గంలో నడవాలని, అందరూ పరలోకానికి వారసులవ్వాలని బ్రదర్ శాంసన్ ఎఫ్రా దైవ సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ విశ్వాసులు, పెద్దలు , ఇంచార్జెస్ పాస్టరమ్మ మణిమాల, దైవ సేవకులు పాల్గొన్నారు. ఈ ర్యాలీకి సహకరించిన పోలీస్ సిబ్బందికి బ్రదర్ శాంసన్ ఎఫ్రా కృతజ్ఞతలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ పి.చెన్నయ్య, సంఘ సేవకులు శివ, కరుణాకర్, డక్కా శ్రీకాంత్, కలబండి.అంకన్న, నల్లమల్ల.అబ్రహం, గోవిందు, తదితర సేవకులు, క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొని, యేసుక్రీస్తు కి మహిమకారంగా,విజయవంతం చేయడం జరిగింది.

# పేదల సొంతింటి కల సాకారం..

**తిరుపతి స్టాఫ్ రిపోర్టర్ ఉత్తేజిత మార్చి 30.**



ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట నియోజకవర్గం, నాయుడుపేట నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 2.5 లక్షల ఇళ్ల సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్నారు. పేదలకు మలి విడత ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. నాయుడుపేటలో టిడ్కో లబ్దిదారులతో గృహ ప్రవేశాలు చేయించారు. ముక్కర అంబికా అనే లబ్ధిదారుకు సొంతింటి వేడుకలో పాల్గొన్నారు. ఆమె కుటుంబ సభ్యులతో చేసుకున్న సత్యనారాయణ స్వామి వ్రతంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. కొత్తింట్లోకి అడుగుపెట్టిన శుభసంధ్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మరో లబ్దిదారు షేక్ నూరి కుటుంబ సభ్యులతో కలిసి వారి సంప్రదాయం ప్రకారం నిర్వహించిన గృహ ప్రవేశంలో పాల్గొన్నారు. నూరి కుటుంబ సభ్యులతో ప్రార్ధనలు చేశారు. కొత్త ఇంటి లబ్దిదారులైన రెండు కుటుంబాలకు చెందిన సభ్యులకు నూతన వస్త్రాలు బహుకరించి... టిడ్కో గృహ స్వాధీన పత్రాన్ని అందించారు. ప్రభుత్వం నెరవేర్చిన సొంతింటి కలతో పాటు... తమ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొనడంతో రెండు కుటుంబాలు సంతోషంలో మునిగితేలాయి. ఈ కార్యక్రమంలో మంత్రులు పార్థసారధి, నారాయణ, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే విజయశ్రీ, అధికారులు, నేతలు పాల్గొన్నారు.

# సామూహిక గృహ ప్రవేశాలు కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..

**తిరుపతి స్టాఫ్ రిపోర్టర్ మార్చి, 30**



నాయుడుపేట మండలం పుదూరు గ్రామంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామూహిక గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, గృహనిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్, సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బి.తాతయ్య బాబు, ఏపీ టిడ్కోచైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హౌసింగ్ మరియు సమాచార శాఖ మంత్రి మాట్లాడుతూ.. ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా ఒక చారిత్రాత్మక కార్యక్రమంగా, ముఖ్యమంత్రి చేతుల మీదుగా సుమారు రెండున్నర లక్షల ఇళ్లకు గృహప్రవేశాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయన్నారు. మూడు నెలల క్రితం విజయవంతంగా నిర్వహించిన మూడు లక్షల గృహప్రవేశాల తర్వాత, మరోసారి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం చేపట్టడం ప్రభుత్వం సంకల్ప బలం, ప్రజల పట్ల నిబద్ధతకు నిదర్శనమన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక సవాళ్లను ప్రజలకు తెలియజేశారు. 2019--24 మధ్య కాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిని, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఆలస్యంగా చెల్లించడం, కాంట్రాక్టర్లకు బకాయిలు పేరుకుపోవడం, విద్యా సంస్థలు మరియు ఆసుపత్రులకు చెల్లింపులు నిలిచిపోవడం వంటి సమస్యలు తీవ్రంగా కనిపించాయన్నారు. ప్రజలు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, అభివృద్ధి మరియు పునర్నిర్మాణం కోసం విశ్వాసంతో ప్రస్తుత నాయకత్వానికి చారిత్రాత్మకమైన మద్దతు ఇచ్చారన్నారు. ఆ విశ్వాసాన్ని నిలబెట్టేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని క్రమబద్ధీకరించడంతో పాటు, సంక్షేమం మరియు అభివృద్ధి మధ్య సమతుల్యత సాధిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఈ గృహప్రవేశాల కార్యక్రమం, ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చడంలో కీలక అడుగుగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతూ, రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశిస్తున్నామని తెలిపారు.

**రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూ..**

టిడ్కో గృహ నిర్మాణాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా 2014--19 కాలంలో ప్రారంభమైన గృహ నిర్మాణ ప్రాజెక్టుల నేపథ్యాన్ని, అమలు విధానాన్ని మరియు తరువాత ఏర్పడిన పరిస్థితులను వివరించారు. ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో పేదలకు నాణ్యమైన, దీర్ఘకాలం నిలబడే ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. దేశ విదేశాలలో గృహ నిర్మాణ నమూనాలను అధ్యయనం చేసి, రాష్ట్రంలో సుమారు 7 లక్షల ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చారన్నారు.

ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, గృహాల పరిమాణాలను 300, 365, 430 చదరపు అడుగులుగా మూడు రకాలుగా రూపకల్పన చేశారన్నారు. మహిళలు స్వయంగా ముందుకు వచ్చి పెద్ద ఇళ్లు కావాలని కోరుకోవడంతో ఈ మార్పులు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ గృహాలను ఆధునిక షీర్ వాల్ టెక్నాలజీతో నిర్మించామని, ఇది సాధారణంగా ఎత్తైన భవనాలకు ఉపయోగించే సాంకేతికత అని మంత్రి వివరించారు. ఈ టెక్నాలజీ ద్వారా నిర్మించిన ఇళ్లు దీర్ఘకాలం నిలబడటంతో పాటు భద్రతా ప్రమాణాలు కూడా మెరుగ్గా ఉంటాయని చెప్పారు. గృహాల్లో కల్పించిన సదుపాయాల గురించి మాట్లాడుతూ ఏ -గ్రేడ్ టైల్స్, టేకు చెక్కతో ప్రధాన ద్వారం, హై క్వాలిటీ విండోలు, గ్రానైట్ వంటగది ప్లాట్‌ఫామ్, స్టెయిన్లెస్ స్టీల్ సింక్, కబోర్డ్స్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ , సెవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ , తాగునీరు, విద్యుత్ సదుపాయాలు అదేవిధంగా, ఈ గృహాలను కేవలం ఇళ్లుగా కాకుండా పూర్తి స్థాయి గేటెడ్ కమ్యూనిటీలుగా అభివృద్ధి చేశామని తెలిపారు. పార్కులు, జిమ్‌లు, పిల్లల ఆట స్థలాలు, కమ్యూనిటీ హాళ్లు, షాపింగ్ సదుపాయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్వాడీలు వంటి సామాజిక వసతులు కల్పించామని పేర్కొన్నారు. తరువాతి కాలంలో ప్రాజెక్టు పరిమాణం తగ్గించబడటం తో పాటు అనేక ఇళ్లు పూర్తి కాలేదని మంత్రి గారు విమర్శించారు. బ్యాంక్ లోన్ల విషయంలో కూడా సమస్యలు తలెత్తి, లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం బాధ్యత తీసుకొని, బాధితుల తరపున సుమారు ?140 కోట్లు బ్యాంకులకు చెల్లించి, వారి ఖాతాలను సరిచేసినట్లు వెల్లడించారు. అదనంగా, అడ్వాన్స్ చెల్లించిన 83,865 మంది లబ్ధిదారుల సమస్యలను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

చివరగా, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, గృహ నిర్మాణ కార్యక్రమాలను సమర్థవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐదు మున్సిపాలిటీల్లో పదివేలకు పైగా టిడ్కో గృహాలను రూ. 735 కోట్ల నిర్మాణం వ్యయంతో చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. నేడు నాయుడుపేట నందు 2,064 టిడ్కో గృహాలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఘన స్వాగతం

**రేణిగుంట ఉత్తేజిత మార్చి 30.**



రెండు రోజుల పాటు జిల్లా పర్యటన నిమిత్తం సోమవారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కి ఘన స్వాగతం లభించింది.

రాష్ట్ర గవర్నర్ తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు, టాస్ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్, శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జె వి. రమణ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీ హరి రావు, శ్రీ కాళహస్తి ఆర్ డి ఓ బానుప్రకాష్ రెడ్డి తదితరులు పుష్పగుచ్ఛాలతో గవర్నర్ గారికి స్వాగతం పలికారు.గవర్నర్ తన పర్యటనలో భాగంగా తిరుపతి శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయంలోని కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్సెస్ ఆడిటోరియంలో నిర్వహించనున్న 13వ స్నాతకోత్సవం కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.

# వింగ్‌టెక్ కంపెనీ' లో ఉద్యోగులు 109మంది ని తొలగించడం దుర్మార్గం!

**వింగ్‌టెక్ కంపెనీ యాజమాన్యంపై జిల్లా లేబర్ అధికారులు చర్యలు ఎక్కడ?**

**వింగ్‌టెక్ కంపెనీ కార్మికులకు ఉద్యోగ భద్రత.. ట్రాన్స్పోర్ట్ బి ఫుడ్ ఫెసిలిటీ కల్పించాలి!!**

**వింగ్‌టెక్ కంపెనీ గేటు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ధర్నా!!!**



**రేణిగుంట ఉత్తేజిత మార్చి 30.**

అక్రమ లాకౌట్లు - వింగ్‌టెక్ ఌ లక్స్‌షేర్ కంపెనీలు తమ వ్యాపార వైఫల్యాల కారణంగా 109 మంది ఉద్యోగులను 2026 మార్చి 31వ తేదీ నాటికి తొలగిస్తున్నారని, ఏప్రిల్ ఒకటో తేదీ నుండి కంపెనీకి సంబంధించిన బస్సు రవాణా సౌకర్యం ఆపేస్తున్నారని, ఉద్యోగులకు మూడు పూట్ల పెట్టే భోజనం సౌకర్యం కూడా ఆపేయడం దుర్మార్గమైన చర్య అని, వింగ్‌టెక్ ఌ లక్స్‌షేర్ కంపెనీలు యాజమాన్యం పైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కఠినమైన చర్యలు తీసుకొని అక్కడ పనిచేసే ఉద్యోగులకు పని భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొండ్రెడ్డి హరినాథ్ డిమాండ్ చేస్తారు. సోమవారం నాడు వింగ్‌టెక్ కంపెనీ గేటు వద్ద ఉద్యోగులకు అండగా సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కంపెనీ ఉద్యోగి చంద్రకళ మాట్లాడుతూ.. వింగ్‌టెక్ మరియు లక్స్‌షేర్ కంపెనీల మధ్య జరిగిన వ్యాపార వైఫల్యం కారణంగా బాధితులైన 109 మంది ఉద్యోగులు మరియు వారి కుటుంబాల దుస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకుపోవడానికి ఈ నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టామని.. అదేవిధంగా మా బాధలు మా కష్టాలు తెలియపరచడానికి సీఎం ని కలవడం లేదా మెయిల్ ద్వారా ఈ లేఖను కంపెనీ ఉద్యోగులు తరపున పంపించడం జరుగుతుందని ఈ ధర్నా సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా రేణిగుంట సిఐటియు మండల కన్వీనర్ సెల్వరాజ్ మాట్లాడుతూ.. వీధిన పడిన 109 మంది ఉద్యోగులకు తిరుపతి జిల్లా లేబర్ అధికారులు సరైన న్యాయం చేయాలని లేదంటే ఉద్యోగులకు సిఐటియు అండగా నిలబడి పోరాటం చేస్తామని జిల్లా అధికారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా కంపెనీ ఉద్యోగి మురళి మాట్లాడుతూ..వింగ్‌టెక్ కంపెనీ గత 7 సంవత్సరాలుగా ఇక్కడ తయారీ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. లక్స్‌షేర్ కంపెనీ ప్రభుత్వం నుండి అనుమతి పొందింది. 2027 నాటికి 7000 ప్రత్యక్ష మరియు 20000 పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తామని వాగ్దానం చేస్తూ గెజిట్ (జీవో నెం. 88/2025) జారీ చేయబడింది. లక్స్‌షేర్ 200 కోట్ల రూపాయలను అడ్వాన్స్‌గా చెల్లించి, 2025 మార్చిలో త్రైపాక్షిక ఒప్పందాన్ని ప్రారంభించింది (గమనిక: ఒప్పందం ప్రకారం, విభజన తేదీ ఇంకా ప్రకటించబడలేదు). ఈ పరివర్తన కాలంలో, ఉత్పత్తి నిలిచిపోయింది మరియు 2000 మంది పరోక్ష ఉద్యోగులను తొలగించారు. వింగ్‌టెక్ లక్స్‌షేర్‌తో మరింత లోతుగా జోక్యం చేసుకుంది.

# పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు

## మంత్రి నారా లోకేష్ ను కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర దంపతులు

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను సోమవారం రోజున ఉండవల్లి లోని గల ఆయన నివాసం నందు ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీటీసీ వరలక్ష్మి లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మంత్రితో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థల యందు సరైన జీతాలు లేక ఉద్యోగస్తులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వానికి రావలసిన సెస్సులు చాలా మొత్తంలో పెండింగ్ లో ఉన్నాయని, ఉమ్మడి జిల్లాల యందు చాలావరకు గ్రంథాలయ భవనాలు పూర్తిగా దెబ్బతిన్నాయని మంత్రికి ఆయన వివరించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా గ్రంథాలయ సంస్థ అభివృద్ధి కొరకు కృషి చేయాలని ఆయన మంత్రికి వివరించారు. పత్తికొండ నియోజకవర్గం లో 1983 సంవత్సరం నుండి తెలుగుదేశం పార్టీ కొరకు అంకితభావంతో పనిచేసిన టిడిపి నాయకులకు తగిన గుర్తింపు కల్పించి నామినేటెడ్ పదవులను అందజేయాలని మంత్రిని ఆయన కోరారు. పత్తికొండ నియోజకవర్గం నందు తెలుగుదేశం పార్టీ మొదటి సభ్యత్వాన్ని తన తండ్రి కుమ్మరి సుంకన్న స్వీకరించారని ఆయన మంత్రికు తెలియజేశారు. ఉమ్మడి జిల్లాల యందు గ్రంథాలయ సేవలు సరిగ్గా లేక చదువుకునే యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రంథాలయ సంస్థను అభివృద్ధి పరచడం ద్వారా యువత చైతన్యవంతులుగా ఎదుగుతారని ఆయన మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పార్టీ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగేంద్ర తెలియజేశారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లాల యందు గ్రంథాలయాల యొక్క అభివృద్ధి కొరకు తన వంతు సహకారాన్ని అందిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తుగ్గలి నాగేంద్ర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వరలక్ష్మి తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జై కిసాన్ పార్కులో పి 4 వార్షికోత్సవం

## దత్తత తీసుకున్న మార్గదర్శకులకు అభినందించిన ఎమ్మెల్యే గిత్త జయ సూర్య

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు మార్చి 30:**







నందికొట్కూరు పట్టణముందు జై కిసాన్ పార్కులో పి 4 వార్షికోత్సవం అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయ సూర్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు మార్గదర్శకులుగా మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, విజయవాణి స్కూల్ కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శాంతిరాజు వీరు కొన్ని కుటుంబాలను దత్తత తీసుకొని ఆర్థికంగా ఆదుకున్నారు. అందులో భాగంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి ఒక కుటుంబానికి మార్గదర్శులు ఆ కుటుంబాన్ని దత్తత తీసుకున్నారు. నందికొట్కూరు మండలం బొల్లవరం గ్రామం నందు బోరెల్లి సుగుణమ్మకు ముగ్గురు కుమార్తెలు కుటుంబ పోషణ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబాన్ని నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి మార్గదర్శులుగా ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని దత్తతగా తీసుకున్నారు. రెండో అమ్మాయి శృతి చదువులో మంచి నైపుణ్యం కలిగిన ఆ అమ్మాయికి బిఎస్సి నర్సింగ్లో సీటు వచ్చింది చదువుకోడానికి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న చదువుకోడానికి ప్రోత్సహించి ఆర్థికంగా కాలేజీ ఫీజు 2 లక్షల 70 వేల తొ వారి కుటుంబంలో ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేశారు. అదేవిధంగా విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శాంతిరాజు దమగట్ల రైతులను 24 కుటుంబాలను దత్తత తీసుకున్నరు. దత్తత తీసుకున్న కుటుంబాలకు శాంతి రాజు పురుగుమందులు, తెగుళ్ళ మందులు, సహాయం చేసి వారి కుటుంబాన్ని ఆదుకుంటున్నారు. అందుకు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య దత్తత తీసుకున్న మార్గదర్శకులకు అభినందించారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం రాష్ట్రంలో మార్గదర్శకులు ఎంతోమంది ముందుకు వచ్చి ఇలాంటి పేద కుటుంబాలను మార్గదర్శకంగా దత్తత తీసుకొని రాష్ట్ర అభివృద్ధిలో తోడ్పడాలని వివరించడం జరిగింది ఈ కార్యక్రమానికి డిస్టిక్ హార్టికల్చర్ ఆఫీసర్ నాగరాజు రెవెన్యూ డిపార్ట్మెంట్ మరియు మున్సిపల్ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.

## నెలబల్లి లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకున్న ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం

**తిరుపతి, ఉత్తేజిత మార్చి 30..**



నాయుడుపేట పర్యటన నిమిత్తం సోమవారం ఉదయం నెలబల్లి లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకున్న ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ఘన స్వాగతం లభించింది. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖ మంత్రి వర్యులు పార్థసారధి, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, సూళ్లూరుపేట, గూడూరు, చంద్రగిరి ఎమ్మెల్యే లు నెలవల విజయశ్రీ, పాశం సునీల్ కుమార్, పులివర్తి నాని, తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి, అధికారులు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి వర్యులకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.



## ప్రతిష్టా మహోత్సవం లో మాండ్రా శివానందరెడ్డి

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు మార్చి 30:**

నందికొట్కూరు మండలం కోళ్లబావాపురం గ్రామంలో జరిగిన ఈరన్నస్వామి, మల్లన్నస్వామి, శివన్న స్వామి ధ్వజ సహిత శ్రీ శ్రీ సుంకులా పరమేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్టా నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జయరామిరెడ్డి, తిరుపాలు, భగవాన్, బాలీశ్వరయ్య మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా టీడ్కో ఇళ్ల ప్రారంభం..

**తిరుపతి ఉత్తేజిత మార్చి 30.**



సూళ్లూరుపేట నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల కోసం నిర్మించిన టీడ్కో ఇళ్లను ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్, టీటీడీ ఎక్స్-ఆఫీషియో సభ్యుడు, టీడీపీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి , పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ 132వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో గురు రాజారావు దేశాయ్

**నందవరం (ఉత్తేజిత న్యూస్)**



మండల కేంద్రంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి నెల చివరి ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించే 'మన్ కీ బాత్' కార్యక్రమం 132వ ఎపిసోడ్ మండల కేంద్రంలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. స్థానిక మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రధాని ప్రసంగాన్ని ఆలకించారు. ఈ సందర్భంగా మండల బిజెపి మండల కన్వీనర్ గురువు రాజారావు దేశాయ్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి తన ప్రసంగం ద్వారా దేశంలోని మారుమూల ప్రాంతాల్లో జరుగుతున్న సామాజిక మార్పులను, పౌరుల విజయగాథలను ప్రపంచానికి చాటిచెబుతున్నారని కొనియాడారు. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ భారత్ మరియు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించడం వంటి అంశాలపై ప్రధాని ఇచ్చిన పిలుపు తమకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. బిజెపి పార్టీ కార్యాలయాల్లో టీవీలు, రేడియోల ద్వారా నాయకులు సామూహికంగా ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. నాయకులతో పాటు స్థానిక రైతులు, యువత పాల్గొని ప్రధాని సూచనలను ఆసక్తిగా విన్నారు. ప్రధాని మోదీ గారి 'మన్ కీ బాత్' కేవలం ఒక రేడియో కార్యక్రమం మాత్రమే కాదని, అది దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడిని భాగస్వామ్యం చేసే గొప్ప వేదిక అని స్థానిక నాయకులు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ాజ మోర్చ మాజీ మండలాధ్యక్షులు కె శివ, డానియల్, బిజెపి సినియర్ నాయకులు టీవి మెకానిక్ శ్రీనివాసులు, బిజెపి మైనారిటీ నాయకులు ఆటో సుభాన్, మినల్ల, గని, రజక బిజెపి నాయకులు చాకలి హనుమన్న, చాకలి రామకృష్ణ మరియు బిజెపి సోసియల్ మీడియ కన్వినర్ దండు వీరేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నందవరం(ఉదయం న్యూస్)**




మండలం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 43 ఏళ్లు పూర్తి చేసుకుని 44వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈరోజు నందవరం మండల కేంద్రంలో వివిధ గ్రామంలో పార్టీ శ్రేణులు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. జెండా ఆవిష్కరణ మండల పార్టీ కన్వీనర్ ఖాసిం వలి, వెంకట్ రామ్ రెడ్డి, పూల చింత బండే గురువు స్వామి మరియు ముఖ్య నాయకులు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, స్వర్గీయ నందమూరి తారకరామారావు ఎన్టీఆర్ ఫోటోకి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కాసిం వల్లి మాట్లాడుతూ,తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీకగా ఎన్టీఆర్ స్థాపించిన ఈ పార్టీ, నాలుగు దశాబ్దాలుగా పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోంది. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతాం అని పిలుపునిచ్చారు. మండల టిడిపి ఆఫీస్ నందు పార్టీ పుట్టినప్పటినుంచి ఉన్నటువంటి సీనియర్ నాయకులకు పూలమాలవేసి సాలవుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగలదిన్నె ఈరన్న , డబ్బాఈరన్న, మస్తాన్, రహిమాన్, బడేసాబ్ వలి, డీలర్ బజారి, వీరారెడ్డి, లక్ష్మీకాంత్ నది కైరావడి వీరేష్ ,మిట్ట సోంపురం వీరేష్, వద్దే గోపాల్, నరసప్ప, చంద్ర దావీద్, శంకరమ్మ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మార్కాపురం జిల్లాను 'కాటమరాజు జిల్లా'గా ప్రకటించాలి...

కాటమరాజు చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి...కాటమరాజు, గంగాదేవి తిరునాళ్లను రాష్ట్ర పండుగలుగా ప్రకటించాలి... యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శి పోలా.వెంకటాద్రి యాదవ్ ప్రభుత్వానికి డిమాండ్...

**రేణిగుంట ఉత్తేజిత మార్చి 30.**



మార్కాపురం జిల్లాను కాటంరాజు జిల్లాగా ప్రకటించాలని యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శి పోలా వెంకటాద్రి యాదవ్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచిన రాజులు ఎంతోమంది ఉన్నారని, అయితే కొందరు రాజులు మాత్రమే ఆలయాలు నిర్మించి హిందూ ధర్మాన్ని కాపాడారని ఆయన కొనియాడారు. వారిలో కాటంరాజు అత్యంత ముఖ్యమైన వారని, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఆయనకు అనేక ఆలయాలు వెలిశాయని పేర్కొన్నారు. ముఖ్యంగా మార్కాపురం ప్రాంతంలోని కాటంరాజు, గంగాదేవి ఆలయాల్లో జరిగే జాతరలకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారని గుర్తుచేశారు.

?ఈ సందర్భంగా కాటంరాజు విశిష్టతను వెంకటాద్రి యాదవ్ వివరించారు. 13వ శతాబ్దానికి చెందిన కాటంరాజు యాదవ వంశానికే కాకుండా తెలుగు నేలకే గర్వకారణమని ఆయన అన్నారు. పశుసంపదను కాపాడటం కోసం, ధర్మ రక్షణ కోసం నెల్లూరు చోళ రాజులతో వీరోచితంగా పోరాడిన ధీశాలి కాటంరాజు అని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం నిలబడిన ప్రజా నాయకుడిగా, భక్తుల కష్టాలు తీర్చే దైవంగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. గంగాదేవిని ఆరాధిస్తూ, ధర్మబద్ధమైన పాలన అందించిన కాటంరాజు చరిత్ర నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వివరించారు.

?కాటంరాజు జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని, కాటంరాజు మరియు గంగాదేవి తిరునాళ్లను రాష్ట్ర పండుగలుగా ప్రకటించాలని వెంకటాద్రి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి స్వామివార్లకు పట్టు వస్త్రాలు సమర్పించాలని కోరారు. మార్కాపురం జిల్లాకు కాటంరాజు పేరు పెట్టడం ద్వారా ఆ మహనీయుడికి సరైన గౌరవం దక్కుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# బేతంచర్లలో ఘనంగా గృహ ప్రవేశాల వేడుక

**లబ్ధిదారులకు నూతన ఇళ్ల అందజేత**

**డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి**

డోన్/నంద్యాల, మార్చి 30:-

నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గ పరిధిలోని బేతంచర్ల పట్టణం శేషారెడ్డి నగర్‌లో లబ్ధిదారులకు నిర్మించిన నూతన గృహాల గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి కొత్త ఇళ్లను పొందిన కుటుంబాలను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి అర్హ కుటుంబానికి 2029 నాటికి సొంత ఇల్లు కల్పించాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం వేగంగా అమలు చేస్తోందన్నారు. ప్రజల సంక్షేమాన్ని ప్రధానంగా భావిస్తూ గృహనిర్మాణ రంగంలో ప్రభుత్వం విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే మొదటి విడతగా 2025 నవంబర్ 12న రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,00,192 గృహాలను లబ్ధిదారులకు అందజేసిన ప్రభుత్వం, రెండో విడతలో భాగంగా మరో 2,50,893 గృహాలను పేద, మధ్యతరగతి కుటుంబాలకు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. గృహ వసతి హక్కును ప్రతి కుటుంబానికి అందించడంలో ఇది చారిత్రాత్మక అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాస వసతి కల్పించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రంలో సామాజిక సమానత్వం, జీవన ప్రమాణాల మెరుగుదల స్పష్టంగా కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే అన్నారు. "ఇల్లు అనేది ఒక కుటుంబానికి భద్రతను, భవిష్యత్తు తరాల అభివృద్ధికి పునాదిని అందిస్తుంది. ఆ పునాదిని బలపరచడమే ప్రభుత్వ సంకల్పం" అని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల సంక్షేమం, పేద కుటుంబాల అభివృద్ధి కోసం మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తాం - ఎమ్మెల్యే

- పేద మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం లక్ష్యం

**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు తప్పక మంజూరు చేస్తామని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా2.5 లక్షల గృహ ప్రవేశ కార్యక్రమంలోసోమవారం బేతంచెర్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ లోని శేషారెడ్డి నగర్ సమీపంలో కూటమి ప్రభుత్వంలోనిర్మించుకున్న నూతన గృహాన్ని ప్రారంభించారు.వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి అవాస్ యోజన ఎన్టీఆర్ గృహ నిర్మాణంలోభాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేస్తామని అన్నారు.అంతరం పట్టణంలో 6వ వార్డు నందు 30 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు డ్రైనేజ్ కాలువల పనులకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ కృష్ణారెడ్డి,ఎంపీడీవో ఫజల్ రహిమాన్,తాసిల్దార్ నాగమణి,నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్,మండల కన్వీనర్ ఎల్లనాగయ్య,పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి,భీమేశ్వర్ రెడ్డి,ఆనంద్ రెడ్డి, రవీంద్ర నాయక్,భీమారెడ్డి,హౌసింగ్ ఏఈ కేశాలు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నుండి భారీగా టీడీపీలో చేరిక

**బేతంచేర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**



బేతంచెర్ల పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, ఆధ్వర్యంలోఈరోజు బేతంచర్ల పట్టణంలోని సుబ్బారెడ్డి కాలనీకి చెందిన శ్రీరాములు, సులోచన,వరాలు,లక్ష్మీదేవి,మంగమ్మ తదితరులతో కలిసి సుమారు100 కుటుంబాలు వైఎస్సార్‌సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి,పార్టీలోచేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలపై విశ్వాసంతోనే ప్రజలు పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎల్లనాగయ్య, బుగ్గన ఆనంద రెడ్డి,భీమేశ్వర్ రెడ్డి,బుగ్గన ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక నూతన గృహాల ప్రారంభోత్సవం

**నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు మార్చి 30:**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సామూహిక నూతన గృహాల ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం

నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలం మైనార్టీ కాలనీలో గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యంలో సామూహిక నూతన గృహాల ప్రారంభోత్సవం లో నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రత్యేక అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాండ్ర సూరంద్రనాథ్ రెడ్డి , రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు , సొసైటీ చైర్మన్ గోవిందు, యూనిట్ ఇంచార్జ్ నబి రసూల్, భాస్కర్ రెడ్డి, సుబ్బారెడ్డి, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక రాజ్యం,అనాది నాగరికతల యుద్ధం

లాల బెచతౌల ,అల్జీరియన్ చరిత్రకారుడు




"ఓడేవాడి కంటే గెలిచేవాడు శక్తిమంతుడేమీ కానక్కర్లేదు, ఎదురుదెబ్బలకు తట్టుకునే మొండితనం, కష్టాలను ఓర్చుకునే గుణం ఉంటే చాలు.' చీ- ఇబ్న్ ఖల్దూన్, ముకద్దిమా (14వ శతాబ్దం)2026, ఫిబ్రవరి 28 ఉదయం.. అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై భారీ వైమానిక దాడులు చేశాయి.12 గంటల్లో ఇరాన్‌లోని క్షిపణి కేంద్రాలు,అణుకేంద్రాలు, సైనిక స్థావరాలపై 900 సార్లు బాంబుల వర్షం కురిసింది. ఇరాన్ అత్యున్నత నాయకుడు అలీ ఖమేనీ కుటుంబంతో సహా ప్రాణాలు కోల్పోయారు. ఈ యుద్ధం రెండుమూడు రోజుల్లో ముగిసిపోతుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.పాతిక రోజుల తర్వాత.. హోర్ముజ్ జలసంధి ఇంకా తెరుచుకోలేదు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రమాదం అంచున నిలబడింది.1970లలో వచ్చిన రెండు చమురు సంక్షోభాల కంటే ప్రస్తుత పరిస్థితి దారుణంగా ఉందని అంతర్జాతీయ ఇంధన సంస్థ ప్రకటించింది. ఇరాన్ నౌకాదళం నాశనమైనా,నాయకులు హతమైనా, అణుకేంద్రాలపై మూడుసార్లు దాడులు జరిగినా.. ఆ దేశం ఇంకా పాలన సాగిస్తోంది, పోరాడుతోంది. ఇప్పటికీ అంతర్జాతీయ చర్చల్లో తన నిబంధనలనే విధిస్తోంది.మార్చి 22న ట్రంప్-- '48 గంటల్లోగా హోర్ముజ్ జలసంధిని తెరవకపోతే,ఇరాన్‌లోని పవర్ ప్లాంట్లను నాశనం చేస్తాం' అని తన 'ట్రూత్ సోషల్' వేదికగా ఒక వార్నింగ్ ఇచ్చారు. దీనికి ఇరాన్-- 'పర్షియన్ గల్ఫ్ మొత్తం మందుపాతరలతో నింపేస్తామని, చమురు కేంద్రాలన్నింటినీ ధ్వంసం చేస్తామ'ని గట్టిగా బదులిచ్చింది. తను ఇచ్చిన గడువు ముగియడానికి మరో 12 గంటలు ఉందనగా.. అమెరికా, ఇరాన్ మధ్య 'చాలా మంచి, ఉపయోగకరమైన చర్చలు జరిగాయని', అందుకే దాడులను ఐదురోజులు వాయిదా వేస్తున్నానని ట్రంప్ ప్రకటించారు. ఒక మహాసామ్రాజ్యం క్షిపణులను ప్రయోగించింది. ఒక పురాతన నాగరికత ఆ దాష్టీకాన్ని తట్టుకొని నిలబడింది. ఇది ఏడువేల ఏళ్ల చరిత్ర వర్సెస్ రెండువందల ఏళ్ల అధికారం!ఇరాన్ పీఠభూమిలో 7,000 ఏళ్ల నుంచే మానవ ఆవాసం ఉంది. క్రీస్తుపూర్వం 3200 నాటికే అక్కడ ఒక గొప్ప నాగరికత విలసిల్లింది. క్రీస్తుపూర్వం 6వ శతాబ్దంలో 'సైరస్ ది గ్రేట్' పాలనలో పర్షియన్ సామ్రాజ్యం ప్రపంచంలోనే అతిపెద్ద శక్తిగా ఎదిగింది. గ్రీస్, ఈజిప్ట్, టర్కీ, ఇరాక్ నుంచి మన పక్కనే ఉన్న పాకిస్థాన్ వరకు అది విస్తరించింది. క్రీస్తుపూర్వం 539లో,యుద్ధం లేకుండానే బాబిలోన్‌ను సైరస్ జయించారు.అక్కడి ప్రజలే కోట తలుపులు తెరిచి ఆయనకు స్వాగతం పలికారు.ఆ సమయంలో సైరస్ తన ఆజ్ఞను ఒక స్తూపంపై రాయించారు. ప్రస్తుతం బ్రిటిష్ మ్యూజియంలో ఉన్న ఆ స్తూపాన్ని, 1971లో ఐక్యరాజ్యసమితి ప్రపంచంలోనే మొదటి మానవ హక్కుల ప్రకటనగా గుర్తించింది. ఆ సైరస్ స్తూపం ప్రకారం.. ఆయన బానిసలందరికీ విముక్తిని, మతస్వేచ్ఛను,సమానత్వాన్ని ప్రసాదించారు. హీబ్రూ బైబిల్‌లో యూదుడు కాని వ్యక్తిని 'మెస్సయ్య' (దేవునిచే ఎన్నుకోబడినవాడు) అని పిలిచారంటే అది కేవలం సైరస్‌ను మాత్రమే.సైరస్ చక్రవర్తి మానవ హక్కుల పత్రాన్ని ప్రకటించిన 2,315 ఏళ్ల తర్వాత (1776లో) పుట్టిన అమెరికా.. ఇప్పుడు అదే నాగరికతను గగనతలం నుంచి నామరూపాలు లేకుండా చేయాలని చూస్తోంది. సైరస్ పత్రం వెలువడిన 2,487 ఏళ్ల తర్వాత (1948లో) ఏర్పడిన ఇజ్రాయెల్.. తన భద్రత పేరుతో ఆ నాగరికతను లొంగ దీసుకోవాలని ప్రయత్నిస్తోంది. పాతికరోజుల పాటు సాగిన ఈ వైమానిక దాడులు ఇరాన్ సుదీర్ఘచరిత్రలో ఒక చేదు అధ్యాయం మాత్రమే. కానీ, అమెరికాకు మాత్రం ఇలాంటి యుద్ధం ఊహకందని విషయం.క్రీస్తుపూర్వం 330లో అలెగ్జాండర్ 'పెర్సెపోలిస్' నగరాన్ని తగులబెట్టాడు.13వ శతాబ్దంలో మంగోలులు ఇరాన్ నగరాలపై విరుచుకుపడి,కొన్ని ప్రాంతాల్లో ముప్పావు వంతు జనాభాను ఊచకోత కోశారు. ఇక 1953లో బ్రిటన్ కుట్ర పన్ని,ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధాని మొహమ్మద్ మొసాద్దెగ్‌ను గద్దె దించింది. 1980లో అమెరికా అందించిన ఆయుధాలతో ఇరాక్.. ఇరాన్‌పై ఎనిమిదేళ్ల పాటు సాగించిన యుద్ధంలో లక్షలాది మంది ఇరానీయులు బలయ్యారు. అయినా సరే,ఇరాన్ ఇంకా ఉంది. పర్షియా ఎప్పుడూ ఇక్కడే ఉంది.ఇప్పుడు బాంబుల దాడికి గురవుతున్నది అవిసెన్నా (ఇబ్న్ సీనా) వంటి మహనీయుల నాగరికత.ఆయన రాసిన 'కానన్ ఆఫ్ మెడిసిన్' గ్రంథం ఆరు శతాబ్దాల పాటు యూరప్ విశ్వవిద్యాలయాల్లో ప్రధాన వైద్య పాఠ్యపుస్తకంగా ఉండేది.

## పేదలకు సొంతిల్లు కలను నెరవేర్చిన ప్రభుత్వం -- ఎమ్మిగనూరులో అభివృద్ధికి నూతన దిశ.





**ఎమ్మిగనూరు శాసన సభ్యులు డాక్టర్ జయ నాగేశ్వర రెడ్డి.**

కర్నూలు, మార్చి:30

కూటమి ప్రభుత్వం ద్వారా పేదలకు సొంతిల్లు కలను నెరవేర్చిందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ జయ నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు.సోమవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణంలోని శివన్న నగర్‌లో 1008 మంది లబ్ధిదారులకు గృహాల పంపిణీ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి పైలాన్ ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి అనంతరం లబ్ధిదారులకు ఇంటి మంజూరు పత్రాలు మరియు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇంటిని నిర్మించుకున్న వారికి పత్రాలను అందజేసి, టిడ్కో లబ్ధి దారులకు మెగా తాళాలను స్థానిక శాసన సభ్యులు డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి , జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అందజేశారు. సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... పేదలకు సొంతిల్లు లేని లోటును కూటమి ప్రభుత్వం తీర్చిందని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి నివాస హక్కు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. 2014-19 కాలంలో ఎమ్మిగనూరు ప్రజలు తనను మొదటిసారిగా శాసనసభ్యునిగా ఎన్నుకున్న సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ, అప్పటి మంత్రి దివంగత వివి మోహన్ రెడ్డి హయాంలో ఇళ్లులేని స్థానిక ప్రజలకు వేల సంఖ్యలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విషయాన్ని వివరించారు. 2011లో తన తండ్రి మరణానంతరం ఇంటింటికీ తిరిగిన సమయంలో ప్రజలు సొంతిల్లు కోసం చేసిన విన్నపాలు తనను ఎంతో ప్రభావితం చేశాయని చెప్పారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యను తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి ఎమ్మిగనూరుకు దాదాపు నాలుగు వేల టిడ్కో గృహాలను మంజూరు చేసినట్లు తెలిపారు. 2014-19 కాలంలో సుమారు 80 శాతం గృహ నిర్మాణ పనులు పూర్తిచేసినప్పటికీ, అనంతరం వచ్చిన ప్రభుత్వం ఆ పనులను పూర్తి చేయకుండా నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరులో నివసించే ప్రజల్లో అధిక శాతం చేనేత కార్మికులే ఉన్నారని, వారి జీవనోపాధి కోసం మగ్గాలకు ప్రత్యేక స్థలం అవసరమని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి దాదాపు ఒక ఎకరా స్థలాన్ని మంజూరు చేసినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ గృహాలను మంజూరు చేస్తున్నామని, సామాజిక న్యాయం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాన్ని సమగ్ర అభివృద్ధి చేయడానికి పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, పార్కులు వంటి అన్ని అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ ప్రాంతం భవిష్యత్తులో ఒక సమగ్ర, ఆధునిక నివాస సముదాయంగా ఎదిగి నూతన ఎమ్మిగనూరు గా పేరుగాంచుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి లబ్ధిదారునికి దాదాపు రూ.10 లక్షల విలువైన ఇంటిని ఉచితంగా అందిస్తున్నామని, భవిష్యత్తులో 100 అడుగుల వెడల్పు గల రహదారి నిర్మాణం కూడా చేపడతామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న డంప్ యార్డ్‌ను బనవాసి ప్రాంతానికి తరలించే చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఎమ్మిగనూరు ప్రజలకు 24 గంటల శుద్ధి చేసిన త్రాగునీరు అందించేందుకు గాజులదిన్నె ప్రాజెక్టు నుండి రూ.156 కోట్లతో టెండర్ ప్రక్రియ జరిగినది, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తిస్థాయిలో నీటి సరఫరా అందించేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

## ఒక్క ఉద్యోగం కుటుంబాన్ని పోషిస్తుంది




ఒక్కరికి ఉద్యోగం వస్తే ఆ కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. కర్నూలు నగరంలోని బి.క్యాంపు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో జాబ్‌మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 కంపెనీల్లో 1125 ఉద్యోగాలను ఈ జాబ్‌మేళా ద్వారా భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. యువతీ, యువకులు తగిన నైపుణ్యాలతో ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఉద్యోగాలు సాధించిన యువత ఆ తర్వాత అదే కంపెనీలో స్థిరంగా ఉద్యోగం చేయాలన్నారు. కంపెనీలో పనికి తగ్గట్టు స్కిల్స్ కూడా పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఓర్వకల్లుకు గతంలో ఎన్నడూ లేనివిధంగా కంపెనీలు తీసుకొస్తున్నామన్నారు. జైరాజ్ ఇస్పాత్ కంపెనీని అప్పట్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చారని, ఇప్పుడు అదే కంపెనీ మరో రూ.6వేల కోట్లతో పెట్టుబడి పెడుతోందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తాము పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అవసరమైన మేరకు ప్రభుత్వ ఉద్యోగాలు సైతం భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, కళాశాల ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్, ఏపీఐఐసీ డైరెక్టర్ జగదీష్ గుప్తా, డీఎస్పీ మెహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ తప్పు దిద్దుకుంటున్నారా...?




టిడిపి భవిష్యత్తు నాయకుడు, ఐటి, విద్యాశాఖ మంత్రి తాను చేసిన కొన్ని తప్పులను దిద్దుకుంటున్నారా.. ? అంటే అవుననే సమాధానం వస్తోంది. గత ఎన్నికలకు ముందు కార్యకర్తలకే తాను పెద్దపీట వేస్తానని, వాళ్ల సమస్యలను పట్టించుకుంటానని, కార్యకర్తే పార్టీకి ప్రాణమని చెప్పి, ఎన్నికల్లో కార్యకర్తలను ఉత్సాహపరిచి భారీ విజయాన్ని నమోదు చేసుకున్నారు. అయితే..పార్టీ గెలిచిన తరువాత వారిని పట్టించుకోవడం లేదని, వారిని దరి చేరనీయడం లేదని, వారికి పనులు చేయడం లేదని, విలువ ఇవ్వడం లేదనే ప్రచారం జోరుగా జరిగింది. ఈ రెండేళ్లలో జరిగిన కొన్ని సంఘటనలు కూడా దానికి దోహదం చేశాయి. పార్టీ కార్యకర్తలకే విలువ ఇస్తానన్న లోకేష్ పాలనలో అధికారుల మాటకే పెద్దపీట వేస్తున్నారనే విమర్శలు వచ్చాయి. పొలిటికల్ పాలన ఉంటుందని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు దాన్ని విస్మరించి అధికారుల చేతిలో కీలు బొమ్మలా మారారని, ఎంత సేపూ కలెక్టర్ల కాన్ఫిరెన్స్, సమీక్షలు, సమావేశాలంటూ..కాలం వెల్లబుచ్చుతున్నారు తప్ప పార్టీని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు పార్టీ వర్గాల నుంచి బలంగా వచ్చాయి.

## 4"అంటే కేవలం నగదు బదిలీ కాదు.. భావి తరాల జీవన ప్రమాణాల మార్పు!

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా**

కర్నూలు, మార్చి 30:- 'బంగారు కుటుంబాల' అభివృద్ధి అంటే కేవలం నగదు బదిలీ కాదని.. వారి పిల్లల ఉన్నత భవిష్యత్తు, ఆలోచనా విధానం మరియు జీవనశైలిని మెరుగుపరచడమే ౯ా4' కాన్సెప్ట్ అసలు ఉద్దేశ్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ భరత్ గుప్తా వివరించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో "పి4 వార్షికోత్సవ స్వర్ణాంధ్ర ఏ 2047" కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏడాది క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు ప్రవేశపెట్టిన౯ా4 (౯ాబఎశ్రీఅఎ-౯ాతీఅజఖ్‌వ-౯ావశీజూశ్రీవ ౯ాఖతీఅవతీంష్ట్రఅజూ) కాన్సెప్ట్ ఒక కొత్త కాన్సెప్ట్ అన్నారు. జూ= (జశీతీజూశీతీష్‌వ ౯ాశీఎఱఖశ్రీ =వంజూశీఅంఱఎఱశ్రీ‌థఎ) అంటే ఏదైనా అవసరం ఉన్నప్పుడు కేవలం డబ్బు సహాయం చేసి వదిలేయడం అన్నారు. కానీ౯ా4 కాన్సెప్ట్ అనేది బంగారు కుటుంబాలకు కేవలం డబ్బు సహాయం చేయడం మాత్రమే కాకుండా, వారి పిల్లల భవిష్యత్తు, వారి ఆలోచనా విధానం మరియు జీవనశైలిని మెరుగుపరచడమే ఈ కాన్సెప్ట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జిల్లాలో మార్గదర్శకులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడంలో ఇంకా పెండింగ్ ఉందన్నారు. జిల్లాలో దాదాపు 59,000 మంది బంగారు కుటుంబాలను, కర్నూలు నియోజకవర్గంలో 2,137 బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకోవాల్సి ఉందన్నారు. ఇక్కడ హాజరైన మార్గదర్శులందరూ మీ వారందరికీ దీని యొక్క ప్రాముఖ్యతను వివరించి, దత్తత తీసుకునే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు.. డాక్టర్లు, రియల్టర్లు, వ్యాపారవేత్తలు మరియు బంగారు నగల వ్యాపారుల వద్దకు వెళ్లి ఈ కాన్సెప్ట్ గురించి వివరించి, వారిని భాగస్వాములను చేయాలని మంత్రి సిపిఓ కి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న ధనిక మరియు మధ్యతరగతి వర్గాల వారికి అవగాహన కల్పించేలా టీమ్‌లను పంపాలని మంత్రి సిపిఓ కు సూచించారు. దత్తత తీసుకునే ప్రక్రియలో నిజంగా అర్హులైన వారు ఎవరో గుర్తించి ముందుకు వెళ్లడం చాలా ముఖ్యం అన్నారు. పేదరికం లేని సమాజం సాధించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. కర్నూలు అసెంబ్లీ పరిధిలో ఉన్న పెండింగ్ లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. స్థిరమైన ప్రభుత్వం ఉంటే ఒక రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో మహారాష్ట్ర, గుజరాత్ ఒక ప్రధాన ఉదాహరణ అన్నారు. సింగపూర్, దుబాయ్ వంటి విదేశాలను చూసినా, అక్కడ స్థిరమైన ప్రభుత్వాలు ఉండటం వల్లే అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో సంక్షోభాలు ఉన్నా, మోదీ గారి నాయకత్వంలో భారతదేశం సురక్షితంగా ఉందన్నారు. ప్రస్తుతం అరబ్ దేశాల నుండి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి చాలా ఆసక్తి చూపిస్తున్నారన్నారు.

## ఉంగుటూరు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం



నందు నిర్వహిస్తున్న PGRS కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వితొ కలిసి పాల్గొన్న ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు....మండలంలో వివిధ గ్రామాల నుండి పలు సమస్యల నిమిత్తం విచ్చేసిన ప్రజాల సమస్యలు తెలుసుకొని, వారి నుండి వినతులను స్వీకరించిన కలెక్టర్ వెట్రి సెల్వి ఎమ్మెల్యేధర్మరాజు ...ఉంగుటూరు మండలం ఉంగుటూరు గ్రామంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల స్థాయిలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. వెట్రి సెల్వితో కలిసి ఉంగుటూరు నియోజకవర్గ శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్ వెట్రిసెల్వి , ఎమ్మెల్యే ధర్మరాజు స్వీకరించి వారితో ప్రత్యక్షంగా మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు, రెవెన్యూ సంబంధిత అంశాలు, కొత్త పెన్షన్లకు సంబంధించిన పలు అభ్యర్థనలను స్వీకరించారు.అనంతరం ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం౯ా+=ా కార్యక్రమాన్ని మండల స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉంగుటూరు నియోజకవర్గానికి చెందిన జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీల ముఖ్య నాయకులు, మండల రెవెన్యూ అధికారి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉండాలంటే...!

మన ఎముకలు మంచి చేవగా, దృఢంగా ఉంటేనే మన శరీరం కూడా బలంగా ఉంటుంది. ఎముకలు బలహీనమైతే పెళుసుగా మారిపోతే చిన్న చిన్న కుదుపులు, దెబ్బలకు కూడా చిటుక్కున విరిగిపోతుంటాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఎముకలు పలు రకాల అనారోగ్యాలకు గురవుతూ.. బలహీనపడుతుంటాయి. మన ఎముకలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుకోవడానికి.. పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన ఎముకలకు తగినంత కాల్షియం, విటమిన్ డి తీసుకోవడం చాలా ముఖ్యం. మన ఎముకలను స్ట్రాంగ్‌గా ఉంచే.. హెల్తీ.. టేస్టీ.. డ్రింక్స్ గురించి ఈ స్టోరీలో చూద్దాం.










పాలు... పాలలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. వెన్న తొలగించిన పాలు తీసుకుంటే.. రోజూవారీ అవసరమైన 30 శాతం కాల్షియం శరీరానికి అందుతుంది. అంతేకాదు, పాలలో విటమిన్ డి అధికంగా ఉంటుంది. విటమిన్ కాల్షియంను సమర్థవంతంగా గ్రహిస్తుంది. మీరు ప్లాంట్ బేస్డ్ మిల్క్ కూడా తీసుకోవచ్చు. రోజూ ఒక గ్లాస్ పాలు తాగితే.. ఎముకలు దృఢంగా ఉంటాయి.

సోయా పాలు... పాలకు తగిన పోషకాల ప్రత్యామ్నాయం సోయాపాలు. ఎండిన సోయా బీన్స్‌ని నీళ్లల్లో నానబెట్టి ఈ పాలను తీయవచ్చు. లాక్టోజ్ పడనివాళ్లు కూడా దీన్ని ప్రయత్నించవచ్చు. సోయాపాలలో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యాన్ని రక్షించడానికి సహాయపడతాయి. ఈ పాలను తాగితే రక్తనాళాలు బలపడతాయి. మెనోపాజ్ చిక్కులకు పరిష్కారం లభిస్తుంది. దీనిలో తక్కువ శాచురేటెడ్ ఫ్యాట్‌లూ, చక్కెరా ఉంటాయి.

గ్రీన్ స్మూతీ... మెగ్నీషియం, జింక్ సైతం ఎముక పటుత్వానికి తోడ్పడతాయి. సమతులాహారం తీసుకోవటం ద్వారా ఇవన్నీ లభిస్తాయి. విటమిన్ కె కూడా ముఖ్యమే. ఇది ఎముక ఏర్పడటంలో, గట్టి పడటంలో పాలు పంచుకునే ప్రొటీన్లను ప్రేరేపితం చేస్తుంది. ఎముకలు గుల్ల బారినవారిలో విటమిన్ కె ఎముక సాంద్రత పెరిగేలా చేస్తున్నట్టు, ఎముక విరిగిపోయే ముప్పు తగ్గిస్తున్నట్టు అధ్యయ నాలు పేర్కొంటున్నాయి. పాలకూర, తోటకూర వంటి ఆకు కూరల్లో ఈ పోషకాలు ఉంటాయి. ఆకుకూరలతో గ్రీన్ స్మూతీ చేసుకుని తాగొచ్చు.


బ్రకోలీ జ్యూస్.. బ్రకోలీలో కాల్షియంతో పాటు.. ఎముకల ఆరోగ్యానికి మేలు చేసే అనేక పోషకాలు నిండి ఉంటాయి. సి, కె- విటమిన్లూ పీచూ సమృద్ధిగా ఉన్న బ్రకోలీ రోగనిరోధక శక్తిని పెంచడమే కాదు, ఎముకల సంరక్షణకీ తోడ్పడు తుంది. దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా కాపాడుతుంది. బ్రకో లీ జ్యూస్ చేసుకుని తాగితే.. ఎముకలు స్ట్రాంగ్‌గా ఉంటా యి.

ఆరెంజ్ జ్యూస్.. ఆరెంజ్ జ్యూస్‌లో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడానికే కాదు.. ఎముకల ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. ఎముక పోగు పడటానికి పునాది వేసే ప్రొటీన్ పోచలు ఏర్పడటానికి విటమిన్ సి అత్యవసరం. దీని స్థాయిలు ఎక్కువగా గలవారిలో ఎముక సాంద్రత అధికంగా ఉంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. రోజూ ఒకగ్లాస్ ఆరెంజ్ జ్యూస్ తాగితే.. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. బోన్ బ్రోత్‌లో కాల్షియం, మెగ్నీషియంతో పూటు.. మినరల్స్ మెండుగా ఉంటాయి. కొల్లాజెన్ అధికంగా ఉండే ఈ డ్రింక్ ఎముకలకు అవసరమైన బిల్డింగ్ బ్లాక్‌లను అందించడమే కాకుండా, ఎముకల నిర్మాణానికి బలమైన మద్దతును కూడా అందిస్తుంది.

# కిచెన్ సింక్ స్మెల్ వస్తుందా..



కిచెన్ సరిగ్గా క్లీన్ చేయకపోతే చాలా స్మెల్ వస్తుంటుంది. ఇలాంటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే కిచెన్ స్మెల్ రాకుండా ఉంటుంది. అవేంటో తెలుసుకోండి. కిచెన్ సింక్ నుంచి స్మెల్ వస్తుంటే అక్కడ ఉండలేం ఇబ్బందిగా ఉంటుంది. ఇదిలానే ఉంటే కీటకాలు, వైరస్ వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే ఎక్కువగా క్లీన్ చేయాలి. అందుకోసం కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.










వెనిగర్.. స్టౌ దగ్గర కిచెన్ వస్తే వెనిగర్ యూజ్ చేస్తే సమస్య తగ్గుతుంది. ఓ కప్పు నీటిలో 3 కప్పుల వెనిగర్ వేసి కాస్త బేకింగ్ సోడా, నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమాన్ని పోసి సింక్ క్లీన్ చేయాలి. దీని వల్ల మరకలు, మురికి కూడా దూరమవుతుంది.

నాఫ్తలీన్ బాల్స్.. సింక్‌లోని వాసనని దూరం చేయడానికి ఈ బాల్స్ హెల్ప్ చేస్తాయి. వీటిని మనం బాత్‌రూమ్స్, అల్మారాల్లో పెడతారు. అయితే వీటిని సింక్‌లోపల కాకుండా కింద పైప్ దగ్గర పెట్టండి. దీని వల్ల వాసన దూరమవుతుంది.

నిమ్మ తొక్కలు.. నిమ్మతొక్కలని వాడడం వల్ల సింక్ క్లీన్ అవుతుంది. అందుకోసం నిమ్మరసం పిండి అందులో ఉప్పు వేసి సింక్ వేసి రుద్దండి. అలానే అరగంట ఉంచి తర్వాత క్లీన్ చేస్తే సింక్ క్లీన్ అవుతుంది. మంచి స్మెల్ వస్తుంది.

పెప్పర్‌మింట్ ఆయిల్.. కిచెన్ సింక్ నుండి స్మెల్‌ని దూరం చేసేందుకు పెప్పర్‌మింట్ ఆయిల్ హెల్ప్ చేస్తుంది. స్ప్రే బాటిల్‌లో కొద్దిగా నీరు పోసి అందులో 10 చుక్కల పిప్పరమెంట్ ఆయిల్ వేసి దీనిని స్ప్రే చేయాలి. దీని వల్ల స్మల్ దూరమవుతుంది.

సబ్బు, బేకింగ్ సోడా, రాక్ సాల్ట్.. సింక్ క్లీన్ చేయడానికి సాధారణంగా సబ్బు, బేకింగ్ సోడా, రాకింగ్ సాల్ట్‌తో క్లీన్ చేయొచ్చు. వీటిని కలిపి కిచెన్ సింక్‌ని క్లీన్ చేయొచ్చు. దీని వల్ల చాలా వరకూ సింక్ క్లీన్ అవుతుంది. స్మెల్ కూడా దూరమవుతుంది.

వేడి నీరు..అదే విధంగా వారానికి ఓ సారైనా వేడి నీరు పోయండి. దీని వల్ల జిడ్డు మరకలు, వ్యర్థాలు బయటకి వెళ్తాయి. దీంతో పాటు డ్రైనేజీ క్లీన్ చేస్తుండాలి. దీని వల్ల సింక్ ఎక్కువగా స్మెల్ రాదు.

# శీతాకాలం ఈ మాస్క్ అప్లై చేస్తే..



శీతాకాలంలో వాతావరణం ఎఫెక్ట్ జుట్టుపై ఎక్కువ పడుతుంది. ఈ సీజన్‌లో చలిగాలుల ప్రభావం, వాతావరణంలో ఉండే తేమ, పొగమంచు.. వంటి కారణాల వల్ల జుట్టు పొడిబారుతుంది, అట్టలా మారుతుంది, చిక్కులు కూడా ఎక్కువగా పడుతుంది. హెల్తీ హెయిర్ ఉన్నవారి పరిస్థితే ఇలా ఉంటే.. డ్రై హెయిర్ ఉన్నవారి బాధలు చెప్పనవసరం లేదు. చలికాలంలో చల్లని గాలుల జుట్టులోని నూనె తీసివస్తాయి, జుట్టును డీహైడ్రేట్ చేస్తాయి. ఈ సీజన్‌లో మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, మృదువుగా మార్చుకోవడానికి.. కొన్ని న్యాచురల్ హెయిర్ మాస్క్‌లు సహాయపడతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

తేనె, పాలతో.. ఈ సీజన్‌లో డ్రై హెయిర్ సమస్యను దూరం చేయడానికి, చిక్కులు సమస్యను తగ్గించుకోవడానికి.. తేనె, పాల హెయిర్ మాస్క్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. తేనె జుట్టుకు తేమనందిస్తుంది. పాలలోని ప్రొటీన్లు, అమినో యాసిడ్స్ మీ జుట్టును లోతుగా హైడ్రేట్ చేస్తాయి. వాటిని మృదువుగా ఉంచుతాయి. జుట్టు చిక్కులు విడదీస్తాయి. మీ మాస్క్ వేసుకోవడానికి.. అరకప్పు పాలలో.. రెండు టేబుల్ స్పూన్ల తేనె వేసి మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు మాస్క్‌లా అప్లై చేసుకోండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత ఘాడత తక్కువగా ఉన్న షాంపుతో తలస్నానం చేయండి. ఈ మాస్క్ వారానికి రెండుసార్లు వేస్తే.. జుట్టు హెల్తీగా, సిల్కీగా ఉంటుంది. హెయిర్ గ్రోత్‌ను కూడా ప్రోత్సహిస్తుంది.

అరటి పండు, కొబ్బరి నూనెతో.. అరటిపండ్లులోని విటమిన్లు, మెగ్నీషియం, పొటాషియం , సిలికాన్ వంటి పోషకాలు జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతాయి. కొబ్బరి నూనె జుట్టును హైడ్రేటింగ్‌గా ఉంచడంతో పాటు అనేక ప్రయోజనాలు అందిస్తుంది. ఈ మాస్క్ పొడిబారిన జుట్టును పట్టులా మారుస్తుంది, చిక్కులు పడకుండా చేస్తుంది. ఈ మాస్క్ తయారు చేసుకోవడానికి.. బాగా పండిన మెత్తటి అరటి పండులో.. రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె వేసి మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని జుట్టు మాస్క్‌లా అప్లై చేయండి. మీ జుట్టును షవర్ క్యాప్‌తో కవర్ చేసి.. 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మంచి రిజల్ట్స్ ఉంటాయి.





అవకాడో, కొబ్బరి పాలతో.. అరకప్పు కొబ్బరిపాలలో మూడు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్, రెండు టేబుల్ స్పూన్ల అవకాడో గుజ్జు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కురులకు అప్లై చేసి 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత మైల్డ్ షాంపూ ఉపయోగించి తలస్నానం చేసి, నాణ్యమైన కండిషనర్ అప్లై చేసుకోవాలి. ఈ ప్యాక్‌లో మనం ఉపయోగించే అవకాడో కురులకు తగినంత తేమ అందించి అవి ప్రకాశవంతంగా కనిపించేలా చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది.

కలబంద, ఆలివ్ ఆయిల్ మాస్క్.. కలబంద.. జుట్టుకు పెట్టడం వల్ల జుట్టులో సహజసిద్ధమైన తేమ నిలిచి ఉంటుంది. కలబందను ఆలవ్ ఆయిల్‌తో మిక్స్ చేసి అప్లై చేస్తే... పొడిబారిన, చిట్లిన జుట్టును మృదువుగా ఆరోగ్యంగా మారుస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల తాజా కలబంద గుజ్జులో మూడు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్ కలపండి. మాడుకు, జుట్టుకు ఈ మిశ్రమాన్ని అప్లై చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనిచ్చి.. గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయండి. ఈ మాస్క్ స్కాల్ప్‌ను శాంతపరచి, జుట్టును ఆరోగ్యంగా ఉంచుతుంది.

# డయాబెటిస్ ఉందా..?




డయాబెటిస్.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మానవాళిని పట్టి పీడిస్తున్న అతిపెద్ద ఆరోగ్య సమస్య. మన దేశంలోనూ డయాబెటిస్ కేసులు విస్తృతంగా పెరుగుతున్నాయి. విస్తృతిపై (ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రిసెర్చ్) చేసిన ఓ అధ్యయనం తాజాగా యూకేకు చెందిన మెడికల్ జర్నల్ లాన్‌సెట్‌లో ప్రచురితమైంది. ఆ అధ్యయనం ప్రకారం ప్రస్తుతం మన దేశంలో మధుమేహుల సంఖ్య 10 కోట్ల మార్కును దాటింది. మధుమేహం సైలెంట్ కిల్లర్. దీర్ఘకాలం పాటు బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో లేకపోతే.. కిడ్నీ, నరాల సమస్యలు, హైపర్‌టెన్షన్, గుండె సమస్యల ముప్పు పెరుగుతుంది. చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిళ్లు కారణంగా డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంది. అంతేకాగు, జన్యుపరమైన కారణాల వల్ల కూడా షుగర్ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. మీ కుటుంబంలో ఎవరైనా.. షుగర్ వ్యాధితో బాధపడుతుంటే, మీకు మధుమేహం ముప్పు పొంచిఉన్నట్లే. మీరు షుగర్ వ్యాధి బారిన పడకుండా.. మరింత శ్రద్ధ తీసుకోవాలసిన అవసరం చాలానే ఉంది. పోషకాహార నిపుణురాలు లీమా మహాజన్ మీరు తీసుకోవాలసిన 5 జాగ్రత్తల గురించి ఇన్‌స్టా గ్రామ్ స్టోరీలో వివరించారు.








తగినంత ప్రొటీన్ తీసుకోండి.. ఆరోగ్యంగా ఉండటానికి ప్రొటీన్ అత్యవసరం. అమైనో ఆమ్లాలతో కూడిన ఇది కణజాలాల తయారీ, మరమ్మతు, దృఢత్వంలో కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో జరిగే జీవక్రియలన్నీ వీటి రూపంలోనే సాగుతాయి. గ నిరోధక వ్యవస్థ సక్రమంగా పని చేయటానికి, హార్మోన్ల నియంత్రణకు, కండరాల దృఢత్వానికివి కీలకం. అంతేకాదు, ప్రొటీన్ మన కడుపును నిండుగా ఉంచి, అతిగా తినకుండా నిరోధిస్తుంది. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది. ప్రతిరోజూ మీ శరీర బరువుకు కనీసం 1 గ్రాము ప్రొటీన్ తీసుకోండి.

పిండి పదార్థాలు మనకు శత్రువు కాద కానీ, అతిగా తీసుకోవడం మంచిది కాదు. మీ డైట్‌లో కార్బోహైడ్రేట్లను తక్కువగానే తీసుకోండి. వాటికి బదులుగా, ప్రొటీన్లు, కూరగాయలు, చిక్కుళు్ళ, ఆరోగ్యకరమైన కొవ్వులు మీ ఆహారంలో తీసుకోండి. ఇవి మీ రక్తప్రవాహంలోకి గ్లూకోజ్‌ను నెమ్మదిగా విడుదల చేస్తాయి. మీ బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి. యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకోండి.. బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచడానికి.. యాపిల్ సైడర్ వెనిగర్ సహాయపడుతుంది. మీ భోజనానికి 30 నిమిషాల ముందు గ్లాస్ వాటర్‌లో ఒక టేబుల్ స్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ మిక్స్ చేసి తీసుకోండి. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది, భోజనానంతర చక్కెర స్పైక్‌లను మెయింటేన్ చేస్తుంది.

భోజనానికీ.. భోజనానికీ మధ్య గ్యాప్ ఇవ్వండి.. ప్రతి భోజనం మధ్య 4-5 గంటల గ్యాప్ ఇవ్వండి. రాత్రి 7 గంటల ముందే భోజనం పూర్తి చేసేయడానికి ప్రయత్నించండి. అంతేకాదు, నేట్ క్రేవింగ్స్‌ను అదుపులో ఉంచుకోండి. ఈ ఉపవాస కాలంలో మన శరీరం గ్లూకోజ్‌ను సమర్థవంతంగా ప్రాసెస్ చేస్తుంది, అనవసరమైన బ్లడ్ షుగర్ స్పైక్‌లను నివారిస్తుంది.



రోజూ వ్యాయామం చేయండి.. శారీరకంగా యాక్టివ్‌గా ఉండటానికి ప్రయత్నించండి. 30 ఏళ్ల లోపుంటే పరుగు, జిమ్‌కు వెళ్లవచ్చు..ఆపై వయసు వారు నడక, ఎరోబిక్స్, యోగా లాంటివి చేస్తే ఆరోగ్యం బాగుంటుంది. రోజులో కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేస్తే మంచిదని నిపుణులు అంటున్నారు.

# ఈ నూనెలతో మసాజ్ చేస్తే పొడిబారకుండా స్కిన్ మెరుస్తుంది..







చలికాలంలో ఈ నూనెలతో మసాజ్ చేస్తే పొడిబారకుండా స్కిన్ మెరుస్తుంది.. చలికాలంలో స్కిన్ కేర్ అనేది చాలా ముఖ్యం. ఎందుకంటే చల్లి వాతావరణంలో రంధ్రాలు బిగుతుగా ఉంటాయి. కాబట్టి, చర్మం ఎక్కువగా మురికి లేకుండా, తాజాగా ఉన్నప్పటికీ కొన్ని సమస్యలొస్తాయి. వాటిని దూరం చేసుకోవాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో చర్మాన్ని కాపాడుకోవాలంటే ఎలాంటి టిప్స్ పాటించాలో తెలుసుకోండి.

ఎందుకు పొడిబారుతుంది.. చలికాలంలో చర్మ సమస్యలు రావడం చాలా కామన్. చల్లని గాలుల కారణంగా చర్మం నుండి తేమ ఆవిరైపోతుంది. దీంతో స్కిన్ డ్రైగా మారుతుంది. బయట వచ్చే చల్లని ఉష్ణోగ్రతల కారణంగా బాడీ లోపల వేడిని స్టోర్ చేసేందుకు ట్రై చేస్తుంది. దీంతో రక్త ప్రసరణ తగ్గుతుంది. చర్మంలో ఆయిల్ స్రావాన్ని తగ్గిస్తుంది. దీని వల్ల స్కిన్ డ్రైగా మారతుంది. దీనికోసం చర్మం పొడిబారకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో తెలుసుకోండి.

ఫేస్ ప్యాక్స్.. ఆయుర్వేద ఫేస్ ప్యాక్స్ సహజ పదార్థాలను కలిగి ఉంటుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేసి పొడిబారకుండా చేస్తుంది. ఇది చర్మాన్ని తాజాగా ఉంచుతుంది. ఆయుర్వేదంలో కొన్ని అత్యుత్తమ ఫేస్‌ప్యాక్స్ ఉన్నాయి. రకరకాల ఫేస్‌ప్యాక్స్‌ని తయారు చేసుకుని వాడొచ్చు.

ఏయే ప్యాక్స్.. ప్యాక్స్‌లో ఎక్కువగా పాలు, బాదం, రోజ్ వాటర్‌తో ప్యాక్ వేసుకోవచ్చు. వీటితో పాటు బొప్పాయి, తేనె, అరటిపండు, కలబంద, పాలు, తేనె, అలోవేరా, మీగడ వీటని ఉపయోగించి ప్యాక్ వేసుకుంటే చాలా వరకూ చర్మంలో తేమ పెరిగి పొడిబారడం తగ్గుతుంది.

ఆయిల్ మసాజ్.. చలికాలంలో చర్మంలో నూనె ఉత్పత్తిని పెంచుతుంది. ఆయిల్ మసాజ్ చాలా మంచిది. అందుకోసం ఏ ఆయిల్స్ వాడాలో తెలుసుకోండి. బాదం నూనె, భృంగరాజ్ ఆయిల్, మంచి నూనె ఇవన్నీ కూడా చర్మానికి మేలు చేస్తాయి..

ఏ నూనె వాడితే ఏ లాభాలు.. వేప నూనె.. ఇది అన్ని చర్మాలకు సూట్ అవుతుంది. వాపు, ఇన్ఫెక్షన్, మొటిమలు, చర్మ అలర్జీలని తగ్గిస్తుంది.

కొబ్బరినూనె : ఇది దద్దర్లు, ఎరుపెక్కడ, చిన్న ఇన్ఫెక్షన్లని దూరం చేస్తుంది.

బాదం నూనె : మొటిమలని తగ్గించి చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది.

షాదావరి : షాదావరి ఆయిల్‌లో యాంటీ ఏజింగ్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది డ్రైనెస్ సమస్యని దూరం చేస్తుంది. చర్మాన్ని దృఢంగా, సాగేలా చేస్తుంది.

భృంగరాజ్ ఆయిల్ .. భృంగరాజ్ ఆయిల్ మొటిమలు, చర్మ సమస్యల్ని తగ్గిస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు.

# వారంతా కొత్త ఫాస్ట్‌ట్యాగ్ తీసుకోవాలి..




వాహనదారులకు బిగ్ అలర్ట్. ఎవరైతే పేటీఎం ఫాస్‌ట్యాగ్ వినియోగిస్తున్నారో వారికి కీలక సూచనలు చేసింది జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఎన్‌హెచ్‌ఏఐ. ఈనెల 15వ తేదీ లోపు అంటే రేపటి లోపు మరో బ్యాంక్ నుంచి కొత్త పాస్ట్ ట్యాగ్ కొనుగోలు చేయాలని కోరింది. ఫాస్ట్‌ట్యాగ్ వినియోగిస్తున్న వాహనదారులకు బిగ్ అలర్ట్. ఎవరైతే పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఫాస్ట్ ట్యాగ్ వినియోగిస్తున్నారో వారంతే ఈనెల 15వ తేదీలోగా మరో బ్యాంక్ నుంచి కొత్త ఫాస్ట్ ట్యాగ్ తీసుకోవాలని సూచించింది నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (%చీనూ×%). దీంతో టోల్ ప్లాజాల వద్ద పెనాల్టీలు, రెట్టింపు ఫీ చెల్లించాల్సిన పరిస్థితుల నుంచి తప్పిచుకోవచ్చని పేర్కొంది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ విధించిన ఆంక్షలు మార్చి 15వ తేదీ తర్వాత అమలులోకి రానున్నాయి. దీంతో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ సేవలన్నీ నిలిచిపోతాయి. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్‌ఏఐ పేటీఎం ఫాస్ట్ ట్యాగ్ వినియోగదారులకు కీలక సూచనలు చేసింది.

ఆర్‌బీఐ ఆంక్షల నేపథ్యంలో పేటీఎం ఫాస్ట్ ట్యాగ్ వినియోగదార్లు ఈ నెల 15 తర్వాత తమ బ్యాలెన్స్ టాపప్ లేదా రీఛార్జ్ చేసుకోలేరు. అయితే, పేటీఎం ఫాస్ట్ ట్యాగ్ లో బ్యాలెన్స్ ఉంటే దానిని మార్చి 15 తర్వాత కూడా ఉపయోగించుకునే వీలుంటుంది. కానీ, సరిపడా బ్యాలెన్స్ లేని సందర్భంలో పెనాల్టీలు లేదా రెట్టింపు ఫీజులు కట్టాల్సి వస్తుందని గుర్తుంచుకోవాలి. ఏవైనా సందేహాలు ఉంటే పేటీఎం పాస్ట్ ట్యాగ్ వినియోగదార్లు తమ బ్యాంకులను సంప్రదించాలని లేదంటే ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ వెబ్ సైట్లోని ప్రశ్నలు- సమాధానాలను పరిశీలించొచ్చని ఎన్‌హెచ్‌ఏఐ సూచించింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ (పీపీబీఎల్) వినియోగదార్లతో పాటు వ్యాపారులు తమ బ్యాంక్ అకౌంట్లను మార్చి 15వ తేదీ లోపు ఇతర బ్యాంకులకు మార్చుకోవాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత ఫిబ్రవరి నెలలోనే సూచించిన సంగతి తెలిసింది. ఆర్‌బీఐ ఆంక్షలు తొలుత మార్చి 1 నుంచే అమలులోకి రావాల్సి ఉంది. అయితే, మరి కాస్త సమయం ఇస్తూ గడువును మార్చి 15కు పొడిగించారు. ఇప్పుడు ఈ గడువు సైతం మరో రోజులోనే ముగియనుంది. ఇప్పుడు మరోసారి పొడిగింటే అవకాశాలు లేనట్లే కనిపిస్తోంది. ఇప్పటి వరకు దీనిపై ఎలాంటి అప్డేట్ లేదు. దేశ వ్యాప్తంగా మొత్తం 8 కోట్లకుపైగా పాస్ట్ ట్యాగ్ లు వినియోగంలో ఉన్నాయి.

# మరో కంపెనీ వాటా మొత్తం కొనుగోలు..



భారత అత్యంత సంపన్నుడు ముకేశ్ అంబానీ తన వ్యాపారాల్ని విస్తరించడంలో దూసుకెళు ్తరు. తాజాగా మరో డీల్ చేసుకున్నారు. ఇప్పటికే వాల్ట్ డిస్నీతో తమ మీడియా వ్యాపార కార్యకలాపాల్ని విలీనం చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రకటించగా.. ఇప్పుడు మరో కీలక ప్రకటన చేసింది. వయాకామ్18లో మరో సంస్థకు ఉన్న13 శాతం వాటాల్ని కొనుగోలు చేయనున్నట్లు పేర్కొంది. ఇండియా టెలివిజన్ రంగం వ్యాపారంలో తమకు ఉన్న వాటాల్ని రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు విక్రయిస్తున్నట్లు అమెరికాకు చెందిన పారామౌంట్ గ్లోబల్ గురువారం రోజు ప్రకటన చేసింది. ఈ మేరకు ఇప్పటికే రెండు సంస్థల మధ్య నిశ్చయాత్మక ఒప్పందం కుదిరిందని వెల్లడించింది. అయితే నియంత్రణ సంస్థల నుంచి వచ్చే అనుమతులు మాత్రమే మిగిలి ఉన్నట్లు తెలిపింది. ఈ డీల్‌లో భాగంగా కొన్ని షరతులు విధించుకున్నామని.. వాటికి రెండు సంస్థలు కట్టుబడి ఉంటే మాత్రమే డీల్ ప్రాసెస్ పూర్తవుతుందని స్పష్టం చేసింది. వయాకామ్18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌లో పారామౌంట్ గ్లోబల్ కు ఉన్న 13.1 శాతం వాటాల్ని రూ. 4286 కోట్లతో కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో వెల్లడించింది. ఇంకోవైపు రిలయన్స్, వయాకామ్18, స్టార్ డిస్నీ మధ్య ఏర్పాటు చేయాలని నిర్ణయించిన జాయింట్ వెంచర్ పూర్తయిన తర్వాత మాత్రమే ఈ తాజా కొనుగోలు ఒప్పందం అమల్లోకి వస్తుందని ఎక్స్ఛేంజీలకు పారామౌంట్ తెలియజేసింది. కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యాక కూడా పారామౌంట్ తన కంటెంట్‌ను వయాకామ్18కు అందిస్తున్నట్లు వెల్లడించింది. ఇక ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తయితే.. వయాకామ్ కంపెనీలో రిలయన్స్ వాటా 70.49 శాతానికి చేరుతుంది. భారత్‌లో తమ మీడియా వ్యాపార కార్యకలాపాల్ని విలీనం చేస్తామని రిలయన్స్ ఇండస్ట్రస్, అమెరికా సంస్థ వాల్ట్ డిస్నీ ఇప్పటికే ప్రకటించాయి. విభిన్న భాషల్లో మొత్తం 120 టీవీ ఛానెల్స్ (స్టార్ ప్లస్, కలర్స్, స్టార్ గోల్డ్ వంటి ఎంటర్‌టైన్మెంట్ ఛానెళ్లు, స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్18 వంటి క్రీడా ఛానెళ్లు), రెండు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ (హాట్‌స్టార్, జియో సినిమా) కలిగి ఉండటం సహా దేశవ్యాప్తంగా చూస్తే 75 కోట్ల మంది వీక్షకుల సంఖ్యతో భారత మీడియా, వినోద రంగంలోనే అతిపెద్ద సంస్థగా ఇది అవతరిస్తుంది. డీల్‌లో భాగంగా.. స్టార్ ఇండియాలో వయాకామ్ 18 మీడియా వ్యాపారం విలీనం అవుతుందని రెండు సంస్థలు తెలిపాయి. విలీనం అనంతరం.. సంస్థ విలువ రూ. 70,352 కోట్లుగా ఉండొచ్చని అంచనా. ఇంకా సోనీ, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలతో పోటీపడేందుకు విలీన అనంతర సంస్థలో రూ. 11,500 కోట్లు పెట్టుబడిగా పెట్టేందుకు అంగీకరించింది రిలయన్స్ ఇండస్ట్రీస్.

# శాలరీ, అద్దె, క్యాష్ విత్ డ్రా, డిపాజిట్లు..

ఆదాయపు పన్ను గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే, కొన్ని లావాదేవీలపై ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ కట్ అవుతుంది. అందులో జీతం, ఇంటి అద్దె, వడ్డీ ఆదాయాలు, నగదు ఉపసంహరణ, ఫిక్స్‌డ్ డిపాజిట్ల వంటివి ఉన్నాయి. మరి ఆయా ట్రాన్సాక్షన్లపై దేనికి ఎంత టీడీఎస్ రేటు ఉంది? అనే లిస్ట్ ఓసారి పరిశీలిద్దాం. జీతం, బ్యాంకు డిపాజిట్లపై వడ్డీ ఆదాయం, కమీషన్, ఇంటి రెంటు, డివిడెండ్లు వంటి ఆదాయాలపై నిర్దేశిత పరిమితి దాటి రాబడి ఉంటే ఆయా ట్రాన్సాక్షన్లపై ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ (టీడీఎస్) కట్ అవుతుంది. అయితే, టీడీఎస్ అనేది నిబంధనల ప్రకారం.. ఒక్కో ట్రాన్సాక్షన్‌కు ఒక్కో విధంగా ఉంది. ఉదాహరణకు ఒక వ్యక్తి నెలకు రూ.50 వేలు ఆ పైన ఇంటి రెంటు చెల్లిస్తున్నాడు అనుకుందాం. ఇంటి యజమానికి రెంటు చెల్లించే ముందే దానిపై 5 శాతం టీడీఎస్ కట్టాల్సి ఉంటుంది. టీడీఎస్ డిడక్షన్‌కి సంబంధించిన రూల్స్ కచ్చితంగా అనుసరించాల్సి ఉంటుంది. అలాగే టీడీఎస్ రిటర్న్స్ ఫైల్ చేయాలి. లేదంటే పెనాల్టీలు పడే అవకాశం ఉంది. కొన్ని సార్లు చట్టపరమైన చర్యలూ ఎదుర్కోవలసి వస్తుంది.

**194ఈఈ సెక్షన్ ప్రకారం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్ లో ఇన్వెస్ట్ చేస్తే రూ.2,500 వరకు మినహాయింపు ఉంటుంది. ఆ తర్వాత 10 శాతం టీడీఎస్ కట్టాలి.సెక్షన్ 194ఎఫ్ ప్రకారం.. మ్యూచువల్ ఫండ్స్ యూనిట్ల కొనుగోలు చేస్తే ఎలాంటి మినహాయింపు లేదు 20 శాతం టీడీఎస్ పడుతుంది. 194హెచ్ ప్రకారం.. కమీషన్, బ్రోకరేజీ రూ.15 వేల వరకు మినహాయింపు ఉంటుంది. ఆ పైన 5 శాతం టీడీఎస్ పడుతుంది.**

టీడీఎస్ రేట్లు అనేవి ఆదాయ స్థాయి, ఎక్కడి నుంచి వస్తుంది?, ఆదాయం పొదుతున్న వ్యక్తి రెసిడెంటా, నాన్ రెసిడెంటా అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. కొన్ని కేసుల్లో టీడీఎస్ డిడక్ట్ చేయకపోతే 7 ఏళ్ల వరకు జైలు శిక్ష సైతం పడే అవకాశం ఉంది. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 276బీ ప్రకారం జైలు శిక్ష సైతం ఉంటుంది. డబ్బులు చెల్లిస్తున్నప్పుడు సంబంధిత రేటులో టీడీఎస్ చెల్లించాల్సి ఉంటుంది. నిర్దేశిత సమయంలోపూ టీడీఎస్ సర్టిఫికేట్ తీసుకోవాలి. ఇంటి రెంటు విషయానికి వస్తే రూ.50 వేలు, ఆపైన రెంటు చెల్లిస్తే అద్దెకు ఉండే వ్యక్తి ఫామ్ 26క్యూసీ దాఖలు చేసిన తర్వాత యజమానికి 15 రోజుల్లోగా ఫామ్ 16సీ అందించాల్సి ఉంటుంది.

ఏ ట్రాన్సాక్షన్లకు ఎంత టీడీఎస్ రేటు?

సెక్షన్ 192 ప్రకారం నెలవారీ జీతంపై బేసిక్ ఎగ్జెంప్షన్ ఉంటుంది. బేసిక్ శాలరీని బట్టి టీడీఎస్ కట్ చేస్తాయి కంపెనీలు

సెక్షన్ 192ఏ ప్రకారం.. ఎంప్లాయిూస్ ప్రావిడెంట్ ఫండ్ ప్రీమెచ్యూర్ విత్ డ్రా చేస్తే రూ.50 వేల వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన విత్ డ్రా చేస్తే పాన్ కార్డు ఇచ్చిన వారికి 10 శాతం, పాన్ కార్డు ఇవ్వకుంటే 20 శాతం టీడీఎస్ కట్టాలి. సెక్షన్ 193 ప్రకారం.. సెక్యూరిటీలపై వడ్డీ రూ.5000 వరకు మినహాయింపు ఉంటుంది. ఈ లిమిట్ దాటితే 10 శాతం టీడీఎస్ పడుతుంది. సెక్షన్ 194 ప్రకారం.. డివిడెండ్ ఆదాయంపై రూ.5000 వరకు మినహాయింపు లభిస్తుంది. ఈ పరిమితి దాటితే 10 శాతం టీడీఎస్ ఉంటుంది. సెక్షన్ 194ఏ ప్రకారం.. బ్యాంకులు, పోస్టాఫీసు డిపాజిట్లపై వడ్డీ ఆదాయం సీనియర్ సిటిజన్లకు అయితే రూ.50 వేల వరకు మినహాయింపు లభిస్తుంది. జనరల్ కస్టమర్లకు రూ.40 వేల వరకు ఎలాంటి టీడీఎస్ ఉండదు. లిమిట్ దాటితే 10 శాతం చొప్పున టీడీఎస్ కట్ అవుతుంది. సెక్షన్ 194బీ ప్రకారం.. లాటరీ, పజిల్స్, కార్డు ఆటల ద్వారా ఆదాయం వస్తే రూ.10 వేల వరకు మినహాయింపు ఉంటుంది. లిమిట్ దాటితే 30 శాతం టీడీఎస్ కట్టాలి. సెక్షన్ 194బీఏ ప్రకారం.. ఆన్‌లైన్ గేమ్స్ ద్వారా ఆదాయం వస్తే ఎలాంటి మినహాయింపులు లేవు. 30 శాతం టీడీఎస్ కట్టాల్సిందే. సెక్షన్ 194బీబీ ప్రకారం.. గుర్రపు పందేల ద్వారా ఆదాయం వస్తే రూ.10 వేల వరకు మినహాయింపు ఉంటుంది. లిమిట్ దాటితే 30 శాతం టీడీఎస్ పడుతుంది.



సెక్షన్ 194డీ ప్రకారం.. వ్యక్తులు, కంపెనీలకు ఇన్సూరెన్స్ కమీషన్ వస్తే రూ.15 వేల వరకు మినహాయింపు ఉంటుంది. లిమిట్ దాటితే వ్యక్తులకు అయితే 5 శాతం, కంపెనీలకు అయితే 10 శాతం టీడీఎస్ పడుతుంది. సెక్షన్ 194డీఏ ప్రకారం.. లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల ప్రీమియం రూ.1 లక్ష వరకు మినహాయింపు ఉంటుంది. దాటితే 5 శాతం టీడీఎస్ కట్టాలి. 194ఈఈ సెక్షన్ ప్రకారం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్ లో ఇన్వెస్ట్ చేస్తే రూ.2,500 వరకు మినహాయింపు ఉంటుంది. ఆ తర్వాత 10 శాతం టీడీఎస్ కట్టాలి. సెక్షన్ 194ఎఫ్ ప్రకారం.. మ్యూచువల్ ఫండ్స్ యూనిట్ల కొనుగోలు చేస్తే ఎలాంటి మినహాయింపు లేదు 20 శాతం టీడీఎస్ పడుతుంది. 194హెచ్ ప్రకారం.. కమీషన్, బ్రోకరేజీ రూ.15 వేల వరకు మినహాయింపు ఉంటుంది. ఆ పైన 5 శాతం టీడీఎస్ పడుతుంది.

194ఐ ప్రకారం.. ఇంటి అద్దె విషయంలో ప్లాంట్, మెషనరీ కోసం రూ.2,40,000 వరకు మినహాయింపు ఉంటుంది ఆపైన 2 శాతం టీడీఎస్ కట్టాలి. అదే ల్యాండ్, బిల్డింగ్, ఫర్నీచర్ దాని కోసం రూ.2.40 లక్షల మినహాయింపు ఉంటుంది. ఆపైన 10 శాతం టీడీఎస్ కట్టాలి. 194 ఐఏ ప్రకారం.. వ్యవసాయ భూమి మినహా స్థిరాస్తి లావాదేవీలకు రూ.50 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన 1 శాతం టీడీఎస్ కట్టాలి. 194ఎన్ ప్రకారం.. క్యాష్ విత్ డ్రా చేసినప్పుడు కోఆపరేటివ్ సొసైటీల్లో రూ.3 కోట్లు, ఇతరులకు రూ.1 కోటి వరకు మినహాయింపు ఉంటుంది. ఆ పైన 2 శాతం టీడీఎస్ పడుతుంది. వివిధ బ్యాంకు ఖాతాల నుంచి నగదు విత్ డ్రా చేస్తే రూ.1 కోటి వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన 2 శాతం టీడీఎస్ పడుతుంది. యాప్ ల ద్వారా విత్ డ్రా చేస్తే రూ.20 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన 2 శాతం టీడీఎస్ కట్టాలి. అదే రూ.1 కోటి దాటితే 5 శాతం టీడీఎస్ పడుతుంది.

# స్వచ్ఛంద బానిసత్వం: గిగ్ కార్మిక వ్యవస్థ




అనిసెట్టి శాయి కుమార్నిత్యం మారుతున్న గమనం: మార్పే సత్యం

మార్పు ఒక్కటే నిరంతరంగా గమించడమే నిజం. సనాతనం, పురాతనం అంటూ ఏమీ లేదు. మార్పే సత్యం, మార్పే నిత్యం, మార్పే జీవం. దీన్ని ఎవరూ అడ్డుకొని ఆపి ఉంచడం సాధ్యం కాదు. మార్పును అర్థం చేసుకుని, సిద్ధాంతాన్ని, ఆచరణను, వ్యూహాలనూ నిరంతర మేథోమథనంతో పదును పెట్టుకోకుండా పాతను పట్టుకు వేలాడే ఏదీ మనుగడలో ఉండలేదు.

### గిగ్ ఆర్థిక వ్యవస్థ: కొత్త బానిసత్వ రూపం?

కొత్త లేబర్ కోడ్‌లతో పనిలేదు, కార్మిక చట్టాల ఊసే అక్కర్లేదు. నిర్దిష్ట పని గంటలతో పనిలేదు. ఏరకమైన సామాజిక భద్రతా పథకాలు, ఈపీఎఫ్, ప్రావిడెంట్ ఫండ్, కనీస పెన్షన్ వంటి ఇబ్బందులు ఏవీ యాజమాన్యానికి ఉండవు. వర్తమాన కాలంలో అతివేగంగా అభివృద్ధి చెందుతున్న 'స్వచ్ఛంద బానిసత్వ విధానం' - గిగ్ కార్మిక వ్యవస్థ స్వభావం ఇది.

దీనికి పెట్టుబడిదారీ దేశం, సామ్యవాద దేశం అనే తేడా కూడా ఏమీ లేదు. అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్‌లతో సహా ప్రపంచవ్యాప్తంగా అతివేగంగా విస్తరిస్తున్న గిగ్ ఆర్థిక వ్యవస్థ, మొత్తం ఉపాధి మరియు ఉత్పత్తి విధానాలలో తీవ్రమైన మార్పులు తెస్తోంది. ఇది కార్మిక-యాజమాన్య సంబంధాలు, వాటిపై ప్రభుత్వ నియంత్రణ వంటి అంశాలపై గుణాత్మక మార్పుకు కారణమవుతోంది.

### భారతదేశంలో గిగ్ విస్తరణకు కారణాలు

ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ఈ స్వేచ్ఛాయత వేదిక ఆధారిత పనుల్లో ఉన్నారు. ముఖ్యంగా భారతదేశ జనాభాలో యువత ఎక్కువగా ఉండడం, ఫోన్ ద్వారా ఆర్థిక లావాదేవీలు నిర్వహించడం విస్తరించడం, స్మార్ట్‌ఫోన్‌లో అంతర్జాలం చౌకగా లభించడం వంటి అంశాలు గిగ్ పనివారి పెరుగుదలలో భారతదేశం మొదటి వరుసలో నిలబడడానికి కారణమయ్యాయి.

గణాంకాల ప్రకారం, 2020 నాటికి వీరి సంఖ్య 77 లక్షలుగా ఉండగా, త్వరలోనే ఇది 2.5 కోట్లకు చేరుకుంటుందని నీతి ఆయోగ్ వంటి సంస్థలు అంచనా వేస్తున్నాయి.

### ఫ్రీలాన్స్ వర్సెస్ ఉద్యోగ భద్రత

వేగంగా విస్తరిస్తున్న ఈ గిగ్ ఆర్థిక వ్యవస్థ అనూహ్యమైన మార్పులకు కారణమవుతోంది. ఏదైనా ఒక సంస్థలో నిర్ణీత కాలానికి, అంటే రోజువారీ కూలికి పనిచేసే విధానానికి భిన్నంగా, పనివారు చేసిన పని పరిమాణాన్ని బట్టి అందుకు తగిన ప్రతిఫలం పొందడంగా దీన్ని చెప్పుకోవచ్చు. దీన్నే మరో పదంలో 'ఫ్రీలాన్స్' అంటే స్వేచ్ఛా పని విధానంగా అనవచ్చు. ఇది యువతకు పనిని కలిగిస్తుంది కానీ, ఉద్యోగ భద్రతను కల్పించదు.

# కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధూ





ఎన్నికల కమిషనర్లుగా అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ, అరుణ్ గోయల్ అనుహ్య రాజీనామాతో కేంద్ర ఎన్నికల సంఘంలో ఏర్పడిన ఖాళీల భర్తీకి కసరత్తు కొలిక్కి వచ్చింది. ప్రధాని నేతృత్వంలో సెలక్షన్ కమిటీ గురువారం భేటీ అయ్యింది. మొత్తం 212 మంది పేర్లలో ఆరుగుర్ని వడపోసి .. చివరకు ఇద్దర్ని ఎంపిక చేశారు. అయితే, దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కానీ, ఇంతలోనే కాంగ్రెస్ ఎంపీ లీక్‌లు ఇవ్వడం గమనార్హం.

కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్లుగా సుఖ్‌బీర్ సింగ్ సంధు, జ్ఞానేశ్ కుమార్‌లను నియమించినట్టు లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత అధీర్ రంజన్ చౌధరీ గురువారం వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్నికల కమిషనర్ల నియమాక కమిటీలో అధీర్ రంజన్ చౌధురి సభ్యుడిగా ఉన్నారు. ప్రస్తుతం ప్రధాని ఎన్నికల కమిషనర్‌గా రాజీవ్ కుమార్ కొనసాగుతుండగా.. సహాయ కమిషనర్లుగా సుఖ్‌బీర్ సింగ్ సంధు, జ్ఞానేశ్ కుమార్‌లను నియమించారు. అనూప్ చంద్ర పాండే గత ఫిబ్రవరిలో పదవీ విరమణ చేయగా.. గతవారం మరో కమిషనర్ అరుణ్ గోయెల్ తన పదవికి రాజీనామా చేశారు. కొద్ది రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనుండగా.. అందుకు సంబంధించిన ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. దీంతో ఇద్దరు కమిషనర్ల నియామకం అనివార్యమైంది. కానీ, కొత్త ఎన్నికల కమిషనర్ల ఎంపికపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రాకముందే.. అధీర్ రంజన్ ఛౌదరీ పేర్లను వెల్లడించడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. కొత్త ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంశాఖ కార్యదర్శి, సిబ్బంది, శిక్షణ వ్యవహారాలశాఖ కార్యదర్శి సభ్యులుగా ఉన్న సెర్చ్ కమిటీ ప్రతిపాదిత పేర్లతో జాబితాను రూపొందించింది. అనంతరం మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ సమావేశమై దీనిపై చర్చించింది. ఇందులో అధీర్‌తో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభ్యులుగా ఉన్నారు. ఈ భేటీ అనంతరం అధీర్ మీడియాతో మాట్లాడుతూ.. 'కమిటీలో ప్రభుత్వానికే మెజార్టీ ఉంది.. తొలుత నాకు 212 పేర్లను పంపించారు.. సమావేశానికి 10 నిమిషాల ముందు ఆరుగురు పేర్లను వెల్లడించారు. చివరకు పంజాబ్‌కు చెందిన సుఖ్‌బీర్ సింగ్ సంధు, కేరళకు చెందిన జ్ఞానేశ్ కుమార్‌లను ఎంపిక చేశారు. ఇది ఏకపక్షమని నేను చెప్పను. కాకపోతే ఈసీల ఎంపికకు అనుసరిస్తున్న ప్రక్రియలో లోపాలున్నాయి' అని ఆయన వ్యాఖ్యానించారు.

# జమిలీ ఎన్నికలకు జై కొట్టిన కోవింద్ కమిటీ..

ప్రస్తుతం దేశవ్యాప్తంగా జమిలీ ఎన్నికలు అంశంపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఒకే దేశం.. ఒకే ఎన్నిక అంటూ ప్రధాని మోదీ గత కొన్నాళు ్గా తన వాణిని వినిపిస్తూ ఉన్నారు. అయితే, జమిలీ ఎన్నికలు నిర్వహించడం సాధ్యమా అనే చర్చ రాజకీయ వర్గాల్లో ఉంది. ఈ క్రమంలోనే ఒకే దేశం ఒకే ఎన్నికపై కసరత్తు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన కమిటీని నియమించింది. తాజాగా ఈ కమిటీ నివేదిక అందజేసింది. నిర్వహణపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ కీలక ప్రతిపాదనలు చేసింది. దీనికి సంబంధించి న నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేసిన కమిటీ.. జమిలీ ఎన్నికలకు జైకొ ట్టింది. మొదటగా లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని, ఆ తర్వాత వంద రోజుల వ్యవధిలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కోవింద్ కమిటీ సిఫార్సు చేసింది. ఒకవేళ హంగ్ ఏర్పడితే అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాల్సి ఉంటుందని తెలిపింది. అనంతరం మరో ఐదేళ్లకు ఎన్నికలను మళ్లీ నిర్వహించాల్సి ఉంటుందని సూచించింది. తొలిసారి జరిగే జమిలీ ఎన్నికలకు అన్ని రాష్ట్రాల శాసనసభల కాలపరిమితి లోక్‌సభ ఎన్నికల తేదీ నాటికే ముగుస్తుందని స్పష్టం చేసింది. జమిలీ ఎన్నికలు నిర్వహించాలని కమిటీలో ఏకాభిప్రాయం వ్యక్తమైనట్టు పేర్కొంది. జమిలీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తు ప్రణాళిక ఉండాలని, అందుకు అవసరమైన సామాగ్రి, సిబ్బంది, భద్రతా బలగాలను సిద్ధం చేసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. జమిలీ ఎన్నికల ఉమ్మడి ఓటర్ల జాబితా, ఆయా రాష్ట్రాల అధికారులతో కలిసి లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటరు ఐడీ కార్డులను రూపొందించాల్సి ఉంటుంది. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక'ల నిర్వహణ ద్వారా పారదర్శకత పెరుగుతుందని కోవింద్ కమిటీ అభిప్రాయపడింది. జమిలీ ఎన్నికల ద్వారా భారతీయుల ఆకాంక్షలు సాకారమవుతాయని, అలాగే, పరిపాలనా వ్యవస్థ వృద్ధి చెందుతుందని నివేదిక పేర్కొంది. దేశంలో ప్రస్తుత ప్రభుత్వ పదవీకాలం ముగిసినప్పుడు లేదా కొన్ని కారణాల వల్ల రద్దైనప్పుడు పార్లమెంటు సభ్యులను ఎన్నుకునే సాధారణ ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు వేర్వేరుగా జరుగుతాయి. అయితే, ఒకే దేశం.. ఒకే ఎన్నిక గురించి ప్రదాని నరేంద్ర మోదీ పలు సందర్భాల్లో ప్రస్తావించారు. బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో 2024లో జమిలీ ఎన్నికలను చేర్చనున్నట్టు తెలిపారు. ఇక, రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రాజ్యసభలో మాజీ ప్రతిపక్ష నేత గులాం నబీ ఆజాద్, ఆర్థిక కమిషన్ మాజీ ఛైర్మన్ ఎన్కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాశ్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వేలు సభ్యులుగా ఉన్నారు. కాగా, దేశంలో 1967 వరకూ లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. కొన్ని రాష్ట్రాల్లో గడువుకంటే ముందుగానే అసెంబ్లీలు రద్దయ్యాయి. అలాగే, లోక్‌సభ కూడా మొదటిసారి గడువుకు ముందే 1970లో రద్దుకాగా.. 1971లో మధ్యంతర ఎన్నికలు నిర్వహించారు.

# డబ్బింగ్ షురూ



పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' ప్రస్తుతం ప్రొడక్షన్ పనుల్లో ఉంది. డబ్బింగ్ పనులకు శుభ ముహూర్తం కుదిరింది. తాజాగా డబ్బింగ్ కార్య క్రమాలు ఆరంభమయ్యాయి. పవన్ కళ్యాణ్ త్వరలో డబ్బింగ్ కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఈ విషయాన్నీ మేకర్స్ వెల్లడించారు. గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ కలయికలో రూపొందుతోన్న చిత్రం కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై అంచనాలు తారా స్థాయిలో ఉన్నాయి. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, రవి శంకర్ యలమంచిలి ఎక్కడా రాజీ పడకుండా ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన 'దేఖ్ లేంగే సాలా' గీతం శ్రోతలను ఉర్రూతలూగించింది. ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన కీలక అప్డేట్లను త్వరలోనే నిర్మాతలు వెల్లడించనున్నారు. హరీశ్ తనదైన శైలిలో రాసిన పవర్‌ఫుల్ డైలాగ్స్‌కు పవన్ డబ్బింగ్ చెప్పనుండటంతో అభిమానుల్లో ఆసక్తి రెట్టింపైంది. ఈ చిత్రంలో శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మూవీ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పుడు డబ్బింగ్ పనులు కూడా మొదలుకావడంతో సినిమాను వేగంగా పూర్తిచేసి, విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# 20 ఏళ్లు పూర్తి...








ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచిన 'హ్యాపీ' చిత్రం విడుదలై నేటితో 20 ఏళ్లు పూర్తయింది. 2006 జనవరి 27న విడుదలైన ఈ సినిమా రెండు దశాబ్దాల మైలురాయిని చేరుకున్న సందర్భంగా అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగ పోస్ట్‌ను పంచుకున్నారు. తన సినీ ప్రయాణంలో అత్యంత సంతోషాన్నిచ్చిన చిత్రాలలో 'హ్యాపీ' ఒకటని ఆయన గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు ఎ. కరుణాకరన్‌కు, తన సహనటి జెనీలియాకు, విలక్షణ నటుడు మనోజ్ బాజ్‌పాయ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అద్భుతమైన సంగీతంతో సినిమాకు ప్రాణం పోసిన యువన్ శంకర్ రాజాను, ఇతర సాంకేతిక నిపుణులను ఆయన ప్రశంసించారు. అలాగే, ఈ చిత్రాన్ని నిర్మించిన తన తండ్రి అల్లు అరవింద్‌కు, గీతా ఆర్ట్స్ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎ.కరుణాకరన్ దర్శకత్వంలో వచ్చిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ అప్పట్లో మంచి విజయాన్ని సాధించింది. తెలుగులోనే కాకుండా మలయాళంలో కూడా 'హ్యాపీ' ఘన విజయం సాధించి, అక్కడ అల్లు అర్జున్‌కు బలమైన అభిమానగణాన్ని సంపాదించిపెట్టింది.

# ఎక్సలెన్స్ అవార్డు



మంచు మోహన్ బాబుకి అరుదైన గౌరవం దక్కింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మక గవర్నర్ అవార్డు ఆఫ్ ఎక్సలెన్స్‌ను లెజెండరీ యాక్టర్ డా. ఎం.మోహన్ బాబు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోల్‌కత్తాలోని లోక్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనకు ఈ పురస్కారం దక్కింది. పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఈ అవార్డును విశిష్ట అతిథుల మధ్య ప్రదానం చేశారు. తర్వాత సాంప్రదాయ ఎట్ హోమ్ రిసెప్షన్ జరిగింది. ఈ కార్యక్రమంలో మోహన్‌బాబు కుమారుడు, మా అధ్యక్షుడు విష్ణు మంచు, మా కోశాధికారి శివ బాలాజీ సందడి చేశారు.ప్రస్తుతం భారతదేశం అంతటా తెలుగు సినిమా హవా నడుస్తోంది. ఈ క్రమంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఒక తెలుగు నటుడికి ఇటువంటి గౌరవాన్ని ప్రదానం చేయడం ఓ ప్రత్యేకతను చాటుకున్నట్లు అయింది. కళకు, కళాకారులకు హద్దులు ఉండవని, భాషా సరిహద్దులు ఉండవని, అంతా ఒక్కటే అనే గణతంత్ర దినోత్సవ సారాంశాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది. మోహన్ బాబు ఈ అవార్డుని అందుకోవడంతో టాలీవుడ్ సెలెబ్రిటీలు, ఆయన అభిమానులు అభినందనలు తెలుపుతున్నారు.మోహన్ బాబు దాదాపు 50 సంవత్సరాలకు పైగా తెలుగు సినీ పరిశ్రమలో విలన్, హీరో, తండ్రి పాత్రల్లో అదరగొట్టారు. 'కలెక్షన్ కింగ్'గా ప్రసిద్ధి చెందిన ఆయన, అనేక సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. తన సొంత బ్యానర్ పై ఎన్నో చిత్రాలను నిర్మించారు. సినిమాలతో పాటు సామాజిక సేవల్లో కూడా ముందుండి... పేద విద్యార్థులకు ఉచిత విద్య, స్కాలర్‌షిప్‌లు అందిస్తూ ఎంతో మందికి సహాయం చేశారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఈ అవార్డు దక్కడం తెలుగు సినీ పరిశ్రమకు, సామాజిక సేవకులకు గర్వకారణంగా నిలిచింది.



# ఫుల్ క్లారిటీ

యంగ్ టైగర్ ఎన్టీఆర్, జాన్వీ కపూర్ హీరో–హీరోయిన్లుగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన 'దేవర' పార్ట్–1 పాన్–ఇండియా స్థాయిలో భారీ సక్సెస్ సాధించిన సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందా? లేదా? అనే అనుమానాలు ప్రేక్షకులల్లో పెరుగుతున్న వేళ... నిర్మాత మిక్కిలినేని సుధాకర్ స్పష్టమైన అప్‌డేట్ ఇచ్చారు.

ఒక ప్రైవేట్ ఈవెంట్‌లో సుధాకర్ మాట్లాడుతూ... "దేవర 2 షూటింగ్ ఈ ఏడాది మే నెలలో ప్రారంభమవుతుంది. అలాగే ఈ సినిమాను 2027లో థియేటర్లలో విడుదల చేస్తాం" అంటూ స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ వ్యాఖ్యలు ఎన్టీఆర్ ఫ్యాన్స్‌లో సంతోషాన్ని నింపాయి. గత కొన్ని నెలలుగా 'దేవర 2'పై ఎలాంటి అప్‌డేట్ రాకపోవడంతో, సీక్వెల్ రద్దు అవుతుందేమో అనే డౌట్స్ నెలకొన్నాయి. కానీ ఇప్పుడు నిర్మాత చేసిన ప్రకటనతో అనుమానాలు తొలగిపోయాయి.

కొరటాల శివ,ఎన్టీఆర్ కాంబినేషన్ ఇప్పటికే 'జనతా గ్యారేజ్', 'దేవర'తో బ్యాక్–టు–బ్యాక్ సూపర్ హిట్స్ ఇచ్చింది. ఇప్పుడు 'దేవర 2'తో హ్యాట్రిక్ హిట్ కొట్టాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. సోషల్ మీడియాలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఇప్పుడు జోష్‌లో ఉన్నారు."దేవర 2 కోసం వెయిట్ చేస్తున్నాం", "హ్యాట్రిక్ హిట్ ఖచ్చితం" అంటూ పోస్టులు పెడుతున్నారు.



# లెజెండరీ జర్నీ

పంజాబ్ నుంచి ముంబైకు వచ్చి, ఎలాంటి సినీ నేపథ్యం లేకుండానే స్టార్‌డమ్ సాధించిన నటుడు ధర్మేంద్ర. 1960ల్లో తన సినీ ప్రయాణాన్ని మొదలుపెట్టిన ఆయన 'షోలే, ధరమ్‌వీర్, సీతా ఔర్ గీతా, చుప్కే చుప్కే' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో నటించారు. మూడొందలకు పైగా చిత్రాల్లో నటించారు. హీరో అంటే కండలు తిరిగిన దేహంతో ఉండాలనే ట్రెండ్‌కు ఆయనే ఆద్యుడు. ఎంపీగా ప్రజా సేవలోనూ పాలుపంచుకున్నారు. ధర్మేంద్రకు పద్మ విభూషణ్ పురస్కారం దక్కడం పట్ల ఆయన సతీమణి హేమమాలిని హర్షం వ్యక్తం చేశారు.1973 ఆయన కెరీర్‌లో అత్యంత లక్కీ ఇయర్‌గా నిలిచింది ఒక్క ఏడాదిలోనే ఎనిమిది బ్లాక్‌బస్టర్లు అందుకున్నారు. 1987లో వరుసగా ఏడు సూపర్ హిట్స్ సాధించి అరుదైన రికార్డులు నెలకొల్పారు. ఒకే ఏడాది తొమ్మిది హిట్ సినిమాల్లో నటించిన ఘనత కూడా ఆయన ఖాతాలోనే ఉంది. అప్పట్లో మూడు, నాలుగు షిఫ్టుల్లో పనిచేస్తూ నిరంతరం సినిమాల్లో బిజీగా ఉండేవారు. తొలుత రొమాంటిక్ పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ధర్మేంద్ర, 1970 తర్వాత యాక్షన్ హీరోగా ప్రత్యేక గుర్తింపు పొందారు. 'షోలే' తర్వాత ఆయన స్టార్ స్టేటస్ మరింత పెరిగింది. డూప్ లేకుండా స్టంట్స్ చేయడం ఆయన ప్రత్యేకత. అందుకే ఆయనను అభిమానులు 'హీ మ్యాన్', 'యాక్షన్ కింగ్' అని పిలిచేవారు. అయితే.. ఇటీవల ధర్మేంద్ర జీవిత కథను ఆధారంగా బయోపిక్ తెరకెక్కించాలనే ప్రయత్నాలు జరిగినప్పటికీ, ఆయన "నా పాత్రకు సమానంగా నటించగల నటుడు ఇప్పటివరకు కనిపించలేదు" అని వినయంగా వాటిని తిరస్కరించారు.



# ఆ ఫీలింగ్ రాదు

తరుణ్ భాస్కర్ లీడ్‌రోల్‌లో నటిస్తున్న హిలేరియస్ విలేజ్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓం శాంతి శాంతి శాంతిః'. ఈషా రెబ్బా హీరోయిన్‌గా నటిస్తున్నారు. సజీవ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ బ్యానర్స్ పై సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణని, అనుప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్, నవీన్ సనివరపు ఈ వెంచర్‌ను నిర్మిస్తుండగా, కిషోర్ జాలాది, బాల సౌమిత్రి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈనెల 30న వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా ఈ సినిమా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఈషా రెబ్బా మీడియాతో ముచ్చటించారు.

'ఇది రీమేక్. ఇలాంటి సినిమా నాకు రావడం చాలా ఆనందంగా అనిపించింది. ఈ సినిమా ఒరిజినల్ నాకు చాలా ఇష్టం. అందులో హీరోయిన్ క్యారెక్టర్ నాకు చాలా నచ్చింది. ఇది అందరూ యూనివర్సల్‌గా కనెక్ట్ అయ్యే స్టోరీ. మన తెలుగు నేటివిటికి తగ్గట్టు కథలో, పాత్రల్లో చాలా మార్పులు చేశారు. ఇందులో ఉండే ఎమోషన్స్ అందరు కూడా కనెక్ట్ అయ్యేలాగా ఉంటాయి. సినిమా చూస్తున్నప్పుడు రీమేక్ అనే ఫీలింగ్ రాదు. ఇందులో అన్ని క్యారెక్టర్స్‌కి ఆడియన్స్ రిలేట్ అవుతారు. నాకు శాంతి క్యారెక్టర్ చేయడం చాలా ఎగ్జైటింగ్‌గా అనిపించింది. ఇలాంటి క్యారెక్టర్ చేయాలని ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నాను. కెరీర్‌లో ఒక్కసారైనా ఇలాంటి పాత్ర వస్తే చేయాలని అనుకునేదాన్ని. ఈ సినిమాకి హండ్రెడ్ పెర్సెంట్ ఎఫర్ట్ పెట్టాను. ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఇందులో మెయిన్ కాన్ఫ్లిక్ట్‌ని చాలా ఫన్నీగా అలాగే ఎంటర్టైనింగ్‌గా చెప్పడం జరిగింది. ఎక్కడ కూడా మెసేజ్ ఇచ్చినట్లుగా ఉండదు. తరుణ్ భాస్కర్ గారితో వర్క్ చేయడం చాలా హ్యాపీ.



# చారిత్రక నవల

యూత్ ఐకాన్‌గా టాలీవుడ్‌లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటుడు విజయ్ దేవరకొండ కెరీర్ ప్రస్తుతం ఒడిదుడుకు మధ్య సాగుతోంది. 'పెళ్లి చూపులు'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి, 'గీత గోవిందం'తో కెరీర్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకున్న విజయ్, తన సహజమైన నటనతో పాటు యూత్‌ను ఆకట్టుకునే ఇమేజ్‌ను తెచ్చుకున్నాడు. అయితే ఇటీవల కాలంలో ఆయన నుంచి వచ్చిన సినిమాలు ఆశించిన స్థాయిలో సక్సెస్ సాధించకపోవడం అభిమానుల్లో కొంత నిరాశను కలిగిస్తోంది. అయినప్పటికీ, విజయ్ మాత్రం కొత్త కథలు, విభిన్న నేపథ్యాలతో సినిమాలు చేస్తూ తన కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌లో పెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. ఈ క్రమంలో విజయ్ దేవరకొండ 14వ సినిమాగా తెరకెక్కుతున్న ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'ట్యాక్సీవాలా', 'శ్యామ్ సింగరాయ్' వంటి విభిన్న చిత్రాలతో దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రాహుల్ సాంకృత్యాయన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ విజయ్‌ను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని పవర్‌ఫుల్ అవతారంలో చూపించి, సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేసింది. అంతేకాదు, 'మమ్మీ' ఫేమ్ హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లో ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నట్లు వెల్లడి కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తి పెరిగింది.



ఈ మూవీకి ' రణబాలి ' అనే టైటిల్ ఖరారు చేసినట్లు ప్రకటించిన మేకర్స్ అందుకు సంబంధించి అదిరిపోయే గ్లింప్స్‌ని వదిలి అందరినీ సర్‌ప్రైజ్ చేశారు.

ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికరమైన ప్రచారం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇది ప్రముఖ రచయిత బండి నారాయణస్వామి రచించిన రాయలసీమ చారిత్రక నవల 'శప్తభూమి' ఆధారంగా తెరకెక్కుతున్నట్లు వినిపిస్తోంది. 2017లో ప్రచురితమైన 'శప్తభూమి' నవల, 18వ శతాబ్దంలో రాయలసీమ ప్రాంతంలో ముఖ్యంగా అనంతపురం వంటి కరువు ప్రాంతాల్లో జరిగిన సామాజిక, రాజకీయ పరిణామాలను హృదయానికి హత్తుకునేలా ఆవిష్కరించింది.

ఆ కాలంలో అధికారంలో ఉన్న హండే రాజుల పాలన, పాలెగాళ్ల దౌర్జన్యాలు, దళిత బహుజన వర్గాల జీవన పోరాటాలు,

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.